ప్రజాశక్తి
శనివారం 12 జూలై 2025
8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

పిఎంఎఫ్‌బివైను సద్వినియోగం చేసుకోవాలి : లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ : తుపాన్లు, కరువు, అకాల వర్షాలు వంటి ప్రకతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వివిధ పంటలకు బీమా పరిహారం పొందేందుకు అందుబాటులో ఉన్న ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై), పునర్నిర్మించిన వాతావరణ ఆధారిత పంట బీమా పథకం (ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్)ను సద్వినియోగం చేసుకోవాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. పీఎంఎఫ్‌బీవై, ఆర్‌డబ్ల్యూబీసీ ఐఎస్‌లపై కలెక్టర్ లక్ష్మీశ.. వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌లో దిగుబడి ఆధారిత పీఎంఎఫ్‌బీవై కింద వరి, ఎర్ర మిరప, మొక్కజొన్న, పెసర పంటలను, అలాగే ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్ కింద పత్తి పంటను నోటిఫై చేసినట్లు చెప్పారు. వరికి గ్రామాన్ని, ఎర్ర మిరపకు మండలాన్ని, మొక్కజొన్న, పెసర పైర్లకు జిల్లాను బీమా యూనిట్లుగా నోటిఫై చేసినట్లు వివరించారు. పీఎంఎఫ్‌బీవై అమలుకు టాటా ఏఐజీ ఇన్సూరెన్స్ కంపెనీ, ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్ అమలుకు ఇఫ్కో టోకియో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలను ఎంపిక చేసినట్లు చెప్పారు. వ్యవసాయ భూమి కలిగిన యజమానులు, సీసీఆర్‌సీ కార్డులు పొందిన సాగుదారులు పథకాల్లో చేరేందుకు అర్హులని వివరించారు. బ్యాంకుల నుంచి పంట రుణం పొందిన రైతులకు రుణంతోపాటు విజ్ఞప్తి మేరకు బీమా ప్రీమియం కూడా మంజూరు చేస్తామని తెలిపారు. అలాగే పంట రుణం తీసుకోని రైతులు కామన్ సర్వీస్ సెంటర్లు (సీఎస్‌సీ), బ్యాంకుల్లో ప్రీమియం చెల్లించి, జాతీయ పంట బీమా పోర్టల్ (ఎన్‌సీఐపీ)లో నమోదు చేసుకొని పథకంలో చేరొచ్చన్నారు. రైతులు ప్రీమియం మొత్తాన్ని తప్ప అదనంగా ఎలాంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. పంట బీమా పథకానికి సంబంధించి మధ్యవర్తులు, బ్రోకర్లు వంటి వారికి దూరంగా ఉండాలని, కామన్ సర్వీస్ సెంటర్ల సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. గ్రామ సచివాలయం, తపాలా కార్యాలయాలు కూడా సీఎస్‌సీగా పనిచేస్తాయన్నారు. రైతులు బీమా పరిహారం పొందాలంటే ఈ-పంట నమోదు, ఈ-కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని అన్నారు. వరికి ఎకరాకు రూ.42,500 బీమా మొత్తం కాగా, చెల్లించాల్సిన ప్రీమియం రూ.850 అని చెప్పారు. ఆగస్టు 15లోగా నమోదు చేసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ, ఉద్యానవన అధికారులు డీఎంఎఫ్ విజకుమారి, పి.బాలాజీకుమార్ పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనరేట్ పరిధిలో నిషేధాజ్ఞలు

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనరేట్ పరిధిలో ఈ నెల 10 నుండి అక్టోబర్ 9వ తేదీ వరకు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని పోలీసు కమిషనర్, మెట్రోపాలిటన్ అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఎస్.వి.రాజ శేఖర బాబు తెలిపారు. ప్రజా జీవనానికి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా సజావుగా శాంతిభద్రతలు పరిరక్షించడానికి నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమయంలో పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఎటువంటి సభలు, సమావేశాలు, ఊరేగింపులు, నిరసన, ధర్నా కార్యక్రమాలను పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా నిర్వహించకూడదని పేర్కొన్నారు. నిషేధాజ్ఞలు అతిక్రమించి నిర్వహించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

కేంద్ర బృందానికి వివరాలివ్వండి : కలెక్టర్

ప్రజాశక్తి - కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో పర్యటిస్తున్న కేంద్ర బృందానికి సంక్షేమ పథకాల వివరాలను అందజేయాలని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులకు సూచించారు. శుక్రవారం మచిలీపట్నంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శిక్షణలో ఉన్న కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, కేంద్ర గ్రామీణ అభివద్ధి మంత్రిత్వ శాఖ జాతీయ స్థాయి మానిటర్ ప్రభాత్ శర్మ తో కలిసి సంబంధిత జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నుండి జాతీయస్థాయి బృందం జిల్లాకు వచ్చిందని, ఈనెల 20వ తేదీ వరకు 3 మండలాల్లోని 16 గ్రామాల్లో పర్యటించి జిల్లాలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను పరిశీలిస్తుందని తెలిపారు. వాటికి సంబంధించిన నివేదికలను ఏరోజుకారోజు సంబంధిత ఉన్నతాధికారులకు పంపుతుందని చెప్పారు. ఉయ్యూరు మండలంల కలవపాముల, సాయిపురం, పెద్ద ఓగిరాల, కడవకొల్లు, ఆకులూరు, చిన్న ఒగిరాల గ్రామాల్లో బృందం పర్యటిస్తుందన్నారు. తోట్లవల్లూరు మండలం గరికపర్రు, కుమ్మమూరు, బొడ్డపాడు, వల్లూరుపాలెం, ఐలూరు, భద్రరాజుపాలెం గ్రామాల్లోనూ, గూడూరు మండలం కలపటం జక్కంచెర్ల, గండ్రం, మద్దిపట్ల గ్రామాల్లోనూ పర్యటిస్తుందని చెప్పారు. ఈసమావేశంలో కేంద్ర బృందం సహాయకులు నందలాల్, డిఆర్‌డిఎ పీడీ హరిహరనాథ్, జెడ్పిసిఈఓ కే కన్నమ నాయుడు, డ్వామా పీడీ శివప్రసాద్, ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇ నటరాజు, ఐసిడిఎస్ పీడీ ఎం.ఎన్.రాణి, గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి వెంకటరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

స్టాంపుల చోరీ కేసులో నిందితుల అరెస్టు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నాన్ జ్యుడీషియల్ స్టాంపులు, తోక బిళ్ళల చోరీ కేసును గన్నవరం పోలీసులు చేధించారు. గన్నవరం సిఐ కార్యాలయంలో డిఎస్‌పి చలసాని శ్రీనివాసరావు శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఈనెల 2వ తేది రాత్రి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు తాళం పగులుగొట్టి రికార్డు రూమ్ బీరువాలో ఉన్న గవర్నమెంట్ స్టాంపులు, స్టాంప్ పేపర్లను నిందితులు దొంగిలించినట్లు తెలిపారు. వాటి విలువ రూ.13 లక్షల 56 వేలు ఉంటుందని చెప్పారు. సబ్ రిజిస్ట్రార్ ప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారించినట్లు తెలిపారు. గన్నవరం సీఐ శివప్రసాద్, ఎస్సై శ్రీధర్ ఆధ్వర్యంలో రెండు బృందాలు గాలించి ఆగిరిపల్లిలో నలుగురిని అదుపులోకి తీసుకుని విచారించామని తెలిపారు. విస్సన్నపేట మండలం తాతకుంట్లకు చెందిన వడ్లమూడి చిన్నారావు, వడ్లముడి రాంబాబు, వడ్రానపు శ్రీనివాసరావు, గన్నవరం శివారు మర్లపాలెంనకు చెందిన ఏనుగు అంకినీడు ప్రసాద్ దొంగతనం చేసినట్లు అంగీకరించారన్నారు. వారి వద్ద నుంచి చోరీకి గురైన వాటిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. సమావేశంలో సీఐ శివప్రసాద్, ఎస్సై శ్రీధర్ పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి చలసాని శ్రీనివాసరావు

మీడియేషన్ సెంటర్లతో కేసుల సత్వర పరిష్కారం

- **కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.గోపి**

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా 90 రోజుల్లో జిల్లాలోని అన్ని న్యాయస్థానాల్లో కేసుల సత్వర పరిష్కారానికి న్యాయమూర్తులు, న్యాయవాదులు మీడియేషన్ సెంటర్ ద్వారా కృషి చేయాలని కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. గోపి పిలుపునిచ్చారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ఆయన శుక్రవారం మాట్లాడుతూ కాలానుగుణంగా న్యాయ ప్రక్రియలో కూడా మార్పులు రావాలన్నారు. సత్వరమే న్యాయం అందిస్తే కక్షిదారులకు న్యాయ వ్యవస్థపై నమ్మకం మరింత పెరుగుతుందన్నారు. కేసుల పరిష్కారంలో జిల్లా వ్యాప్తంగా శిక్షణ పొందిన 64 మంది న్యాయవాదులను, సోషల్ వర్కర్లను, మీడియేటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్పెషల్ డ్రైవ్‌గా జిల్లాలోని అన్ని బార్ అసోసియేషన్లో కేసులను పరిష్కరించాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ రామకష్ణయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.పోతురాజు, జిల్లా కోర్టు పిపి లంకే వెంకటేశ్వరరావు, మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. గోపి



స్వాధీనం చేసుకున్న గంజాయి చాక్లెట్లను చూపుతున్న డిఎస్‌పి రత్నరాజు

రైల్వేస్టేషన్లో తనిఖీలు

కోరమాండల్ రైలులో గంజాయి చాకెట్లు స్వాధీనం

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ రైల్వేస్టేషన్‌లో శుక్రవారం రైల్వే పోలీస్ అధికారులు, విజయవాడ సత్యనారాయణపురం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. వివిధ ప్లాట్ ఫారాలపై విస్తృతంగా ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న రైళ్లను క్షణ్ణంగా పరిశీలించారు. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలులో గంజాయిను చాక్లెట్లను తరలిస్తున్నట్లు గుర్తించి స్వాధీనం (మిగతా 2లో)

నేడు ఉచిత కేన్సర్ నిర్ధారణ శిబిరం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, విజయవాడ ప్రెస్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యాన శనివారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ఉచిత కేన్సర్ నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు విజయవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కంచల జయరాజ్, దాసరి నాగరాజు, ఎపియుడబ్ల్యుజె విజయవాడ అర్బన్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు చావా రవి, దారం వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ శిబిరంలో మెమోగ్రఫీ, గర్భాశయ స్కానింగ్, పాప్స్మియర్, ఊపిరితిత్తుల కేన్సర్ వంటి పరీక్షలు ఉచితంగా చేయడంతోపాటు రిపోర్టులు కూడా అందజేస్తారని తెలిపారు. ఈ శిబిరాన్ని శాసనసభలో విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్ ప్రారంభిస్తారని తెలిపారు. విజయవాడ పట్టణంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని వైఎస్ఆర్ ఫీడర్ 11 కెవి లైన్ మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 8 నుండి 10 గంటల వరకు అజిత్‌సింగ్‌నగర్‌లోని దాబా కోట్లు మెయిన్ రోడ్డు,.లారీల బజార్, కృష్ణాహోటల్ సెంటర్, వాటర్ ట్యాంక్ రోడ్డు, యాడ్ రోడ్, స్మైల్ హాస్పిటల్ ఏరియా పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు విజయవాడ పట్టణ విద్యుత్ శాఖ కార్యనిర్వాహక ఇంజినీరు పి.రవీంద్ర బాబు, అజిత్‌సింగ్‌నగర్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు డి.కిరణ్‌కుమార్ తెలిపారు. వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ వారికి సహకరించాలని కోరారు.

కార్ల దొంగతనం, తాకట్టు కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి - విజయవాడ : కార్లు దొంగతనం చేయడమే గాక, వాటిని ఓ వ్యక్తి వద్ద తాకట్టుపెట్టి రూ.10 లక్షలు తీసుకుని తిరిగి చెల్లించని కేసులో నిందితుడిపై కృష్ణలంక పోలీసులు చీటింగ్ (సెక్షన్ 420) కేసు నమోదు చేశారు. కృష్ణలంక పోలీసుల కథనం ప్రకారం... విజయవాడ వన్‌టౌన్ భవానీపురంనకు చెందిన యశ్వంత్ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి పరిమి వంశీ వద్ద మూడు కార్లు తాకట్టు పెట్టి రెండు నెలల్లో తిరిగి ఇస్తానని చెప్పి ఈ ఏడాది జనవరి 10న రూ.10 లక్షలు తీసుకున్నాడు. కానీ గడువు తీరినా తిరిగి డబ్బు చెల్లించకుండా యశ్వంత్ కాలయాపన చేస్తున్నాడు. డబ్బులు ఇచ్చిన వంశీ వత్తిడి చేయడంతో జూన్ నెలాఖరులో డబ్బులు ఇస్తానని, విజయవాడ బృందావన్ కాలనీ వద్దకు రావాలని యశ్వంత్ ఫోన్లో చెప్పాడు. యశ్వంత్ చెప్పినట్లు...వంశీ మూడు కార్లతో అక్కడికి చేరాడు. అయితే రూ.10 లక్షలు ఇవ్వకుండానే వంశీ వద్ద కార్లు కీలు తీసుకొని యశ్వంత్, అతని సోదరడు దీపక్ పరారయ్యారు. వంశీకి యశ్వంత్‌ను పరిచయం చేసింది దీపక్కే. వంశీ స్వగ్రామం విజయవాడ రూరల్ మండలం నిడమానూరు. యశ్వంత్‌పై రేపల్లె, భవానీపురం, పటమట పోలీస్‌స్టేషన్లలో ఇప్పటికే చీటింగ్ కేసులు ఉన్నాయి. ఎట్టకేలకు యశ్వంత్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. 420 సెక్షన్ కింద కేసు నమోదు చేసి అరెస్టుచేశారు. స్టేషన్ బెయిల్‌పై గురువారం సాయంత్రం విడుదల చేశారు. అయితే నిందితుడు యశ్వంత్‌పై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు.

రైల్వేస్టేషన్లో తనిఖీలు

(మొదటి పేజీ తరువాయి)

చేసుకున్నారు. గంజాయితో ప్యాక్ చేసిన చాక్లెట్లను తరలిస్తున్న యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈసందర్భంగా రైల్వే డీఎస్పీ రత్నరాజు మీడియాతో మాట్లాడుతూ గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. దీనిలో భాగంగా పోలీసులు బందాలుగా ఏర్పడి తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. గంజాయిని చాక్లెట్ ఉండలుగా మార్చి రవాణా చేస్తున్నట్లు గుర్తించామని ఆయన చెప్పారు. ఈ తనిఖీల్లో సత్యనారాయణపురం సిఐ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ తరలింపునకు స్థల పరిశీలన



ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం అజిత్ సింగ్ నగర్, ఎక్సెల్ ప్లాంట్లో పర్యటించారు. వన్‌టౌన్ రాజీవ్ గాంధీ కూరగాయల మార్కెట్, పూల మార్కెట్‌ను తరలించేందుకు ఎక్సెల్ ప్లాంట్ వద్ద గల స్థలాన్ని పరిశీలించారు. సౌత్ సెంట్రల్ రైల్వే స్థలంలో ఉన్న ఈ మార్కెట్‌ను అజిత్ సింగ్ నగర్ ఎక్సెల్ ప్లాంట్ వద్ద ఉన్న ఖాళీ స్థలంలోకి తరలించేందుకు గల అవకాశాలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, పర్యవేక్షణ ఇంజనీర్ పి సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి ఎంజి రోడ్‌లోని ఆర్ఎస్ బ్రదర్స్, మర్కంటైల్ భవనం, మాన్యవర్ షాపింగ్ మాల్‌ను విఎంసి ఇబ్బంది శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈకార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానం, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

యాసిడ్ గోడౌన్‌కు సీలు



ప్రజాశక్తి - విజయవాడ సిటీ : నగరపాలక సంస్థ పరిధిలోని విద్యాధరపురం లక్ష్మీ నగర్‌లో గల యాసిడ్ గోడౌన్‌కు శుక్రవారం విఎంసి అధికారులు సీలు వేశారు. నివాస ప్రాంతాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఈ గోడౌన్‌లో చుట్టుపక్కల వారు అభ్యంతరం తెలియజేయడంతో దానిని తనిఖీ చేశారు. విఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు సీలు వేశారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ వన్ హెల్త్ ఆఫీసర్ అన్నపూర్ణ, సర్కిల్ వన్ శానిటరీ సూపర్వైజర్ సోమరాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ ఎ.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

14న గురుకుల పాఠశాలల్లో మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 5వ, ఇంటర్మీడియట్ ప్రవేశ ప్రరీక్ష రాసి ఇంకా సీట్లు రాని విద్యార్థినీ విద్యార్థులకు కృష్ణాజిల్లా వీరపనేనిగూడెంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఈనెల 14వ తేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల సమన్వయ అధికారి ఎ.మురళీకృష్ణ తెలిపారు. కేవలం కృష్ణాజిల్లా అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో (బాలికలు: వీరపనేనిగూడెం, బల్లిపర్రు, చల్లపల్లి, మోటూరు, బాలురు : రుద్రవరం, పామర్రు)ల్లో మిగిలి ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రవేశ ప్రరీక్ష రాసిన విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

IN THE COURT OF THE ADDL. JUNIOR CIVIL JUDGE AT GUDIVADA
O.S. No. 144/2023

Between:
State Bank of India, Gudivada,
rep. by its Chief Manager .....Plaintiff.
AND
Kadama Phani Kumar, Father's name. not known, Hindu, aged about 45 years, Employee, D.No.10/234, Teachers Colony, Gudivada, Krishna District, Gudivada JCJC. ..... Defendant.

పై నెంబరు దావాలోని ప్రతివాదికి శ్రీ కోర్టు వారి ద్వారా పంపిన సమన్లు సెర్వ్ కానందున సమన్స్ సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా అమలు చేయుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పై నెంబరు దావాలోని Defendant ది. 16-07-2025వ తేదీన ఉదయం 10-30 గంటలకు కోర్టువారి ఎదుట ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల పై నెంబరు దావా పరోక్షముగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది : 16-07-2025

ఇట్లు
శ్రీ జి.యల్.యన్.వి. అప్పాజి, బి.కామ్,, బి.యల్.
వాది తరపు న్యాయవాది, గుడివాడ.

యజమానిని చంపి పనిమనిషి పరారీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలో దారుణం చోటు చేసుకుంది. ఇంటి యజమానిని హతమార్చి ఇంట్లో ఉన్న బంగారం నగలతో పనిమనిషి పరారైంది. మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీలో బొద్దులూరి వెంకట రామారావు (70) తన తల్లి సరస్వతితో కలిసి నివాసం ఉంటున్నాడు. తల్లిని చూసుకునేందుకు 3 రోజుల క్రితం అనూష అనే పని మనిషిని పెట్టుకున్నారు. ఆమె కూడా వారితో పాటు ఉంటోంది. ఈ క్రమంలో గురువారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో రామారావు గదిలో లైట్లు వెలగడంతో తల్లి సరస్వతి వచ్చి చూడగా మంచంపై అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. మంచం మీద, రామారావుపై కారం చల్లి ఉంది. పని మనిషి అనూష కనిపించలేదు. బీరువా పగులగొట్టి ఉంది. పక్క ఫ్లాట్ వారిని పిలిచి వారి సాయంతో పోలీసులకు సమాచారం అందించారు. మాచవరం పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని ఆధారాలు సేకరించారు. పని మనిషి అనూషను తెల్లవారుజామున 6 గంటల సమయంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. నిందితురాలు తన భర్త సాయంతో రామారావు ముఖంపై దిండు పెట్టి ఊపిరాడకుండా చేసి చంపినట్లు ప్రాథమికంగా గుర్తించారు.

డ్రై డే కచ్చితంగా పాటించాలి

విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాశక్తి - విజయవాడ : దోమల వల్ల కలిగే వ్యాధుల నుండి నివారణకు ఫ్రైడే డ్రై డే నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఆయన శుక్రవారం పుచ్చలపల్లి సుందరయ్య స్కూల్, సింగ్ నగర్ లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు దోమల బారిన పడకుండా ఉండేందుకు అవగాహన కల్పించారు. అనంతరం సింగ్‌నగర్‌లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కే ప్రభుదాస్, బయాలజిస్ట్ కామేశ్వరరావు పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన

నా క్లయింటు అయిన పామర్రు బ్రాంచ్ స్పందన స్ఫూర్తి ఫైనాన్సియల్ లిమిటెడ్ మేనేజర్ అయిన కోటా చింతయ్య గారి కుమారుడు కోటా రాజారావు నాకిచ్చిన సంజయిషీ ప్రకారం తెలుపునది ఏమనగా...

నా క్లయింటు పామర్రు స్పందన స్ఫూర్తి ఫైనాన్సియల్ లిమిటెడ్ బ్రాంచ్ మేనేజర్ 5నెలల నండి పనిచేయు చున్నాడు.ది. 3-07-2025వ తేదీన పగలు 12.00 గంటల ప్రాంతములో బందరు రోడ్డులోని సాయిదుర్గా నగర్లో వున్న ఆఫీసు నుంచి ఫొటోస్టాట్ కోసం అతని బండిమీద బయలుదేరి పామర్రు బందరు రోడ్డులో వున్న పోటోస్టాట్ షాపువద్దకు వచ్చి చూసుకొనగా బండికి వున్న బ్యాగ్ కనబడలేదు. దారిలో ఏక్కడో పడిపోయినది చుట్టుప్రక్కల గాలించినను బ్యాగ్ ఏక్కడ కనిపించి యుండలేదు. దానిలో కలెక్షన్ రశీదు బుక్ డిమాండ్ షీట్స్ కంపెనీ కస్టమర్ అయిన కొక్కిలిగడ్డ చంటిపేరున గల ఒరిజినల్ రిజిస్ట్రర్ ఇంటిడాక్యుమెంట్ నెం 2582/2019 రు గల దస్తావేజు వుండియున్నది. కాబట్టి పైబ్యాగ్ ఏవ్వరికైనా దొరికిన యెడల నాకుగానీ, నా క్లయింటుకు గానీ అప్పగించగలరు అని తెలియ పరచుకొంటున్నాము. ఎవ్వరికైనా దొరికిననూ తిరిగి ఇవ్వకుండా అన్యాక్రాంతము చేయదలచినచో నా క్లయింటును బైండ్ చేయజాలరు. అని ఇందుమూలము గా తెలియపరచుకుంటున్నాము.

కోటా రాజారావు
స్పందన స్ఫూర్తి ఫైనాన్సియల్ లిమిటెడ్ బ్రాంచ్ మేనేజర్, పామర్రు
సెల్ నెం.9502396230.

ఇట్లు
పులి కేశవబాబు బిఏ, బియల్ .,
పులి నాగవర్ధన్ బాబు
బి.ఎ., ఎల్ఎల్.బి., ఎల్ఎల్.యం.,
అడ్వకేట్స్ పామర్రు
సెల్ నెం. 9885588730.

వేలం ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, విజయవాడ.
ఎఫ్.డి.పి నెం: 299/2016 ఇన్ ఒ.యస్ నెం:1135/2010

బిట్వీన్ :
1) శ్రీమతి గోడుమా పద్మ 2) శ్రీమతి పోలిశెట్టి నరసమ్మ (డైయిడ్ ది.27-03-2025)
3) శ్రీమతి మామిడి చిన్నమ్మ 4) పి .శ్రీనివాసరావు 5) పి. రవి కుమార్ 6) .ఉసా నాగ శిరీషా.
(4 నుండి 6వ వారి వరకు ఐ.ఎ నెం: 470/2025 ద్వారా 2వ పిటీషనర్ యొక్క వారసులను భర్త, కుమారుడు, మరియు కుమార్తైను పిటీషనర్స్‌గా చేర్చడమైనది) .... పిటీషనర్స్ / వాదులు
మరియు
చిరుగుడి అప్పారావు (డెయిడ్) మరియు ఇతరులు............ రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

To, Respondent/ defendant 1 to 18
R1: Chirugudi AppaRao (died on 09-08-2018)
R2: Chirigudi Venkata Rao (Died on 10-06-2016): Exparte
R3: Chirigudi Kanaka Rao: (Died on 17-02-2022)
R4: D. Subrahmanyam (died on 08-08-2014)
R5: Mogga Sambasiva Rao (Died on 24-12-2010)
R6: Mogga Narasimha Murthy
R7: Mogga Siva Parvathi and 7 are the LRS of 5th Defendant were added as defendants 6 and 7 as per the orders 1.A.No.507/2011 passed on 22-02-2012)
R 8: Damu Appa Rao (is the LR of 4th Defendant was added as per the order in I.A.No:1450/2014 passed on 12-12-2014)
R9: Ch. Naga Mani W/o. Late Ch. Appa Rao, Hindu, aged about 50 years. House-wife,
R10: Ch. Naga Durga D/o. Late Ch. Someswara Rao S/o. Appa Rao (1st Defendant) Hindu, aged about 26 years.
(11) Ch. Sri Valli D/o. Late Ch. Someswara Rao S/o. Appa Rao (1st Defendant) Hindu, aged about 24 years.
R12: Ch. Sravani D/o. Late Ch. Someswara Rao S/o. Appa Rao Hindu, aged about 21 years, 9 to 12 are R/o. Flat No.417, Rajeev Nagar, Vijayawada-15,
R13: Ch. Suguna W/o. Ch. Venkata Rao, Hindu, aged about 60 years,
R14 : Ch. Sai Grand S/o. Ch. Venkata Rao, Hindu, aged about 21 years,
R15: Ch. Praveen Grand S/o.Ch. Venkata Rao, Hindu, aged about 19 years,to 15 are R/o. Pipula Road, Santhinagar, Wambay Colony Road, Vijayawda -15.
R16: Ch. Jagadamba W/o. Late Ch. Kanaka Rao, Hindu, aged about 60 years,
R17: Ch. Abiram S/o. Late Kanaka Rao, Hindu, aged about 20 years.
R18: Ch. Sanny S/o. Late Kanaka Rao, Hindu, aged about 19 years. (16 to 18 are R/o. D.No.24-7-4, Rajagoplachari Street, Ramnagar, Gandhinagar, Vijayawada -3
...Legal heirs of the Dito:D Added) IA NO 879/2023of dated 5/7/2023.

కృష్ణా జిల్లా, ప్రస్తుతము ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ సబ్ రిజిష్టార్ ఇలాకా, విజయవాడ తాలుకా, లోని వాదులు 1వ ను ండి 3వవారు , మరియు ప్రతివాదులు 1వ నుండి3వ వారు కు సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములు కలిగి, సదరు దావా ఆస్థి పై కోర్టులో వాదులు 1వ నుండి 3వ వారు షేర్ కోసం దావా వేయగా సదరు దావా షెడ్యూలు ఆస్థిని 1/6 సమాన బాగము లగా వాదులు 1వను ండి 3వ వారు, మరియు ప్రతివాదులు 1వ నుండి 3వ వారికి పూర్వార్జితం అయిన ఆస్తికి ది. 25-8-2015న పిలిమినరీ డిక్రీ ఇచ్చినారు. సదరు డిక్రీ ప్రకారం ఫైనాల్ డిక్రీ వేయగా శ్రీకోర్టువారు సదరు దావా షెడ్యూలు ఆస్థిపై కమీషనర్‌ను అపాయింట్ చేయగా, కమీషనర్‌గారు ది. 04/05/2023న సదరు దావా షెడ్యూల ఆస్థి 6 సమ బాగములు గా చేయుటకు వీలుకాదు అని కోర్టు వారికి రిపోర్టు చేసినారు. సదరు కమీషనర్ గారి రిఫోర్టు ప్రకారం దావా షెడ్యూలు ఆస్థిని వేలం వేయమని కోర్టు వారిని వాదులు కోరగా శ్రీకోర్టు వారు యీ పేపరు ప్రకటన ద్వారా వేలం వేయుటకు ది.28-07-2025వ తేదికి వాయిదా వేసినారు. సదరు తేది ఉదయం 10.30 గంటల లగాయతు పై కోర్టు వారి ఎదుట వేలము జరుపబడును.

దావా షెడ్యూల్ ఆస్థి :- యన్.టి.యఎస్ నెం :718, అసెస్మెంట్ నెం: 6007, బ్లాక్ నెం: 27, వార్డు నెం: 8, డోర్ నెం. 24-7-4 , జొన్న విత్తుల వారి వీధి, (రాజగోపాలచారి వీధి) రామా నగర్, గాంధీనగర్, విజయవాడ దాఖలా 50 చ.గ.లలో అస్‌బెస్టాస్ సిమెంట్ రేకుల ఇల్లు కు హద్దులు : తూర్పు : సూరపనేని సుబ్బారావు, దక్షిణం: బోయిన కనకయ్య ఆస్థి, పడమర: సోములు గారి ఆస్తి మరియు దారి ఉత్తరం: సంగయ్య గారి ఆస్థి . 1) ఇ.సి దాఖలా అన్యాక్రాంతములు (మార్టిగేజిలు) లేవు 2) గవర్నమెంట్ వారి టాక్స్ దాఖలా బాకాయిలు మరియు కోర్టు అటాచ్‌మెంట్ బాకీని పరిగణ లోకి తీసుకొని వేలం జరుపబడును.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

మార్కెట్ విలువ : రూ .20,00,000/-

విజయవాడ,
తేది.11-07-2025.

ఇట్లు:- కోలా పతాంజలి అడ్వకేట్,
అరండల్‌పేట, విజయవాడ-520002
మొబైల్ నెం:9441175597

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
శనివారం 12 జూలై 2025

ప్రజలను చైతన్యం చేయడంలో మీడియా పాత్ర కీలకం : కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ డీకే బాలాజీ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సమాజంలో మార్పు కోసం ప్రజలను అన్ని విధాలుగా చైతన్యవంతం చేయడంలో మీడియా పాత్ర ఎంతో కీలకం అని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జీ కన్వెన్షన్ హాల్లో కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో వారి ఆధ్వర్యంలో వార్తలాప్ పేరుతో జర్నలిస్టులకు మీడియా కార్యశాల నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో మీడియా నుంచి వచ్చే అభిప్రాయం (ఫీడ్ బ్యాక్) ప్రభుత్వాలకు ఎంతో ఉపయోగ పడుతుందని, దీని ద్వారా లోటుపాట్లను సరి చేసుకునేం దుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అయితే ప్రభుత్వం చేసే మంచి పనులను సైతం ప్రజలకు తెలియ చెప్పాల్సిన అవసరం కూడా ఎంతో ఉందని చెబుతూ, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలో 16 మంది అనాధ పిల్లలను వివిధ ప్రాంతాలలో తల్లిదండ్రులకు దత్తత ఇచ్చామని అది తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని ఈ సందర్భంగా తెలియజేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన సందర్భంలో జిల్లాలో సాధించిన అభివద్ధిని పుస్తక రూపంలో తీసుకొచ్చామని, ఆ సమాచారాన్ని మీడియాకు త్వరలోనే అందిస్తామని తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ మాట్లాడుతూ ప్రజలను చైతన్యవంతం చేసే వార్తలను రాయాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సివిల్ జడ్జి కెవి రామకష్ణయ్య మాట్లాడుతూ న్యాయ సేవాధికార సంస్థ ద్వారా బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉచిత న్యాయ సేవలు అందిస్తున్న విధానాన్ని వివరిస్తూ, చట్టాలు, ఉచిత న్యాయ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. హిందూ న్యాయ కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ వివిధ మీడియా చట్టాలు, భావ ప్రకటనా స్వేచ్ఛ, రాజద్రోహం, పరువు నష్టం తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షుడు బండి రామకష్ణ, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఏడి రమేష్ చంద్ర, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డైరెక్టర్ పి రత్నాకర్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎం వెంకటేశ్వర ప్రసాద్, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

విషం తాగి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ రూరల్ మండలంలోని తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో గల శేరీదింటకుర్రు గ్రామానికి చెందిన కోట వెంకటేశ్వరరావు (46) అనారోగ్యంతో బాధపడుతూ విషం తాగి మతి చెందినట్లు తాలుకా ఎస్ఐ ఎన్.చంటిబాబు తెలిపారు. శుక్రవారం తాలుకా పోలీసు స్టేషన్‌లో ఆయన విలేకర్లుతో మాట్లాడుతూ మతి చెందిన వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఈ నెల 7వ తేదీన వెంకటేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతూ మద్యం తాగి అదే సమయంలో ఇంటిలో ఉన్న పురుగుల మందును కలుపుకుని తాగాడన్నారు. మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బెదిరింపుల కేసులో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-అవనిగడ్డ : బెదిరింపుల కేసులో అక్రమ రేషన్ బియ్యం రవాణా దారుడుపై సస్పెక్టెడ్ షీట్ బైండోవర్ ఓపెన్ చేసినట్లు డిఎస్పి టి విద్యా శ్రీ తెలిపారు. అవనిగడ్డ సబ్ డివిజన్ పరిధిలో అక్రమ రేషన్ బియ్యం, ఇసుక బుసక, చిత్తులాట, జోద క్రీడలు కోడిపందాలు నిర్వహించే వారిని అదుపు చేసేందుకు పోలీస్ శాఖ ద్వారా ఒక ప్రత్యేక బందాన్ని ఏర్పాటు చేసి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిని అడ్డుకునే చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా అవనిగడ్డ తొమ్మిదవ వార్డు కు చెందిన కామిరెడ్డి వినయ్ కుమార్(నాని) పోలీసులకు ఫోన్ చేసి తాము రేషన్ బియ్యం రవాణా చేస్తాం అంటూ దూషణలతో బెదిరింపులకు పాల్పడగా ఈ మేరకు వినయ్ కుమార్ గురించి పోలీసులు విచారణ చేయగా అతనిపై రేషన్ బియ్యం అక్రమ రవాణా చేసినట్లు గతంలో రెండు కేసులు నమోదయి ఉన్నట్లు విచారణలో బయటపడిందని డిఎస్పి తెలిపారు. దీనితో వినయ్ కుమార్ ప్రవర్తనపై అనుమానం వచ్చి అతను తరచు రేషన్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడతాడని గుర్తించి అతను అసాంఘిక కార్యకలాపాలకు కూడా పాల్పడతాడని అనుమానంతో అతనిపై అవనిగడ్డ పోలీస్ స్టేషన్లో సస్పెక్టెడ్ షీట్ ఓపెన్ చేసి బైండోవర్ చేసినట్లు తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలో ఎవరైనా అనుమతులు లేకుండా ఇసుక, రేషన్ బియ్యం, చిత్తులాట, జోదం సింగిల్ నెంబర్ లాటరీలు నిర్వహిస్తే వారిపై పోలీసు వారు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

బందరు అభివృద్ధిపై చర్చకు సిద్ధం : టిడిపి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : బందరులో జరిగిన ప్రతి అభివద్ధి కార్యక్రమం వెనుక తెలుగుదేశం పార్టీ, కొల్లు రవీంద్ర ముద్ర ఉందని మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు లోగిశెట్టి స్వామి మాట్లాడుతూ మచిలీ పట్నంలో మూడు తరాలుగా రాజకీయం చేస్తున్నప్పటికీ మూడు కిలోమీటర్లున్న పట్టణంలో మీ అభివద్ధి జాడ ఎక్కడుందో చెప్పగలరా అని ప్రశ్నించారు. మచిలీపట్నాన్ని దశాబ్దాలుగా నిర్లక్ష్యం చేశారనీ, మూడు దశాబ్దాలుగా ఎమ్మెల్యేలుగా మంత్రులుగా పని చేసిన పేర్ని నాని కుటుంబం మూడు కిలోమీటర్లున్న బందరులో ఏ మూల కూడా పైసా పని చేసిన పాపాన పోలేదన్నారు. 2014-19 మధ్య కొల్లు రవీంద్ర చేసిన అభివద్ధిని చెప్పడానికి మేం సిద్ధమని, మీరు చేసినదేంటో చెప్పగలరా అని ప్రశ్నించారు. అవసరమైతే అభివద్ధి పై చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలోనియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ఖాజా, నియోజకవర్గ రైతు సంఘం కార్యదర్శి పామర్తి లక్ష్మణ్, 33వ డివిజన్ ఇంఛార్జి అసదుల్ హుసేన్ అమీర్ తదితరులు ఉన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు కీలకం : ఎస్‌పి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : పోలీసులు ఫైరింగ్ సాధనలో తర్ఫీదు పొంది అత్యవసర సమయాల్లో ప్రజల, ప్రభుత్వ, ధన, ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలని కష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు సూచించారు. శుక్రవారం మచిలీపట్నం మండలంలోని మంగినపూడి ఫైరింగ్ రేంజ్ ప్రాక్టీసులో ఆయన స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగిన పూడిలోని జిల్లా పోలీస్ ఫైరింగ్ రేంజ్‌లో పోలీస్ అధికారులకు నిర్వహించిన ఫైరింగ్ సాధన ప్రక్రియలో పాల్గొని ఫైరింగ్ ప్రక్రియ గూర్చి అధికారులకు పలు సూచనలు చేసారు. ఫైరింగ్ లో ప్రతి అధికారి పాల్గొని మంచి మెళకువలు నేర్చుకొని, ఫైరింగ్‌లో ఉన్న సందేహాలను నివత్తి చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు సేవలు చాలా కీలకమని, అదేవిధంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని జిల్లా పోలీసు శాఖ ఉన్నతి కోసం ముందడుగు వేయాలని సూచించారు.



ఫైరింగ్‌లో పోలీసులకు సూచనలిస్తున్న ఎస్‌పి

క్షయ వ్యాధి నిర్మూలనపై ర్యాలీ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిఎల్‌ఎటిఓ డాక్టర్ ఏ .వెంకట్రావు సూచించారు. టిబి ముక్త భారత్ అభియాన్ అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏ.వెంకటరావు మాట్లాడుతూ క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఈ వ్యాధి ఒకరినుండి మరొకరికి గాలి ద్వారా వేగంగా వ్యాపిస్తుందన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు రెండు వారాల పైబడి దగ్గు, జ్వరంతో పాటు దగ్గినప్పుడు కళ్లెలో రక్తపు చారలు కనపడటం, ఆకలి మందగించటం, బరువు తగ్గిపోవటం వంటి కొన్ని లక్షణాలు ఉండవచ్చు న్నారు. దీనికి సంబంధించి మచిలీపట్టణంలో ఉన్న సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా పరీక్షలు చేస్తారన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఈ ర్యాలీలో డిపిపిఎం ఎన్.మధు సూదనరావు, ఎస్ టి ఎస్, ఏ.విజయ గౌరీ, టి బిహెచ్‌వి, కె వి వి ప్రసాద్ బాబు, కె వి ఎన్.సుధాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

హాస్టల్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

- అధికారులకు కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రభుత్వ సంక్షేమ వసతి గహ విద్యార్థులకు సంక్షేమ అధికారులు తల్లిదండ్రులతో సమానమనిజిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. విద్యార్థులు మెరుగైన విద్యను అభ్యసించడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదివేలా సంక్షేమ అధికారులు కషి చేయాలన్నారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతులు, గిరిజన సంక్షేమ, గురుకుల వసతి గహాల నిర్వహణపై ఆయా శాఖల జిల్లా అధికారులు, సహాయ సంక్షేమ అధికారులు, వసతి గహ సంక్షేమ అధికారులతో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ శుక్రవారం కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 34 సాంఘ్రిక సంక్షేమ వసతి గహలలో 2218 మంది, 26 వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గహలలో 1259 మంది, 3 వెనుకబడిన తరగుతుల సంక్షేమ వసతి గహాలలో 341 మంది,2 మైనార్టీ సంక్షేమ వసతి గహలలో 64 మంది విద్యార్థులు ప్రస్తుతం విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి జి. మహేశ్వరరావు, మైనార్టి సంక్షేమ అధికారి అబ్దుల్ రబ్బాని, వెనకబడిన తరగతులు, గిరిజన సంక్షేమ అధికారిణి ఎ. విజయశాంతి, గురుకుల విద్యాలయ సంక్షేమ అధికారి మురళికష్ణ, సహాయ సంక్షేమ అధికారులు వి. గణేష్, టి. గాయత్రి, ఎం. విజయ, జిల్లాకు చెందిన వసతి సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

వంతెన ప్రారంభం

ప్రజాశక్తి-పమిడిముక్కల : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పామరు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. శుక్రవారం పమిడిముక్కల మండలంలోని వేల్పూరు గ్రామంలో 93 లక్షల రూపాయలతో నిర్మించిన వంతెనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముళ్ళపూడి, వీరంకిలాకు, కనుమూరు గ్రామ ప్రజలు నిత్యం ఈ వంతెనపై ప్రయాణం చేస్తారని, ఈ వంతెన నిర్మాణం తొమ్మిది నెలల్లో పూర్తి చేయడం అభినందనీయ మన్నారు. మండలంలోని గ్రామ ప్రజలతో ఎప్పుడు అందు బాటులో ఉంటూ పల్లెనిద్ర, పల్లెబాట కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేల్పూరు గ్రామ సర్పంచ్ దిలీప్ కుమార్, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు జక్కా శ్రీనివాసరావు, అబ్బాస్, కొల్లూరు బాజ్జి, మైనేని నరేంద్ర, ఆర్ అండ్ బి ఏఈ మల్లికార్జున్‌రావు, జడ్‌పిటిసి ఏనుగు వెంకటరమణకుమారి తదితరులు పాల్గొన్నారు.



వంతెన ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంఎల్‌ఎ

స్పోర్ట్స్ కిట్ అందజేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని పెంజెంద్ర జిల్లా పరిషత్ హై స్కూల్ పూర్వ విద్యార్థి అయిన తప్పిట ఈశ్వరరావు సుమారు ఐదు వేల రూపాయల విలువగల స్పోర్ట్స్ కిట్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే నాగబాబు శుక్రవారం అందజేశారు. పాఠశాల స్టాఫ్, విద్యార్థులు పాఠశాల తరపున దాతకు హదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.



క్రికెట్ క్రీడాకారులకు తాతయ్య అభినందన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఈ ఏడాది జరిగిన అండర్-19 క్రికెట్ టోర్నమెంట్‌లలో అద్భుత ప్రతిభ కనబరిచి వెంగ్ సర్కార్ ఫౌండేషన్ ద్వారా భారత దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి మెరుగైన ప్రదర్శన చేసిన వారిలో ఎంపికైన టీంలో జగ్గయ్యపేట పట్టణంలోని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ క్రికెట్ కోచ్ నిమ్మల రాజేంద్రప్రసాద్ దగ్గర శిక్షణ తీసుకొన్న యువ క్రీడాకారులు వరుణ్ సాత్విక్, రాజేష్‌లను శుక్రవారం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రత్యేకంగా అభినందించారు. పట్టణంలోని జీవిజె బాయ్స్ హై స్కూల్లోని స్టేడియం వద్దకు ఎమ్మెల్యే రాజగోపాల్ స్వయంగా వచ్చి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఇంగ్లాండ్ వీసా స్టాంపింగ్ అయిన పాస్పోర్ట్‌లను తమ చేతుల మీదుగా వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీరాం సంజయ్ కృష్ణ, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, టిడిపి ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, కౌన్సిలర్ పేరం సైదేశ్వరరావు, నోముల రఘు, ఎసిఎ కోచ్ నిమ్మల రాజేంద్రప్రసాద్, బివి సుధీర్, బాషా తదితరులు పాల్గొన్నారు. ఇంగ్లాండ్ టూర్‌కు ఎంపికైన యువ క్రికెటర్ రాజేష్‌కు ప్రోత్సాహకంగా 10 వేల రూపాయలు శ్రీరాం కష్ణ పవన్ (కిట్టు) అందజేశారు.



మద్యం సీసాలు ధ్వంసం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామలో అనధికారికంగా మద్యం లూజు విక్రయాలు బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని విజయవాడ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్.వి శివరామ్ హెచ్చరించారు. శుక్రవారం నందిగామ ఎక్సైజ్ కార్యాలయం వద్ద సీజ్ చేసిన మద్యం సీసాలను ధ్వంసం చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నందిగామ ఎక్సైజ్ పరిధిలో 17 మద్యం షాపులు ఉన్నాయని తెలిపారు. బెల్ట్ షాపులు ద్వారా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం షాపుల్లో లూజు మద్యం అమ్మినట్లు తెలిస్తే సదరు మద్యం షాపులను తక్షణమే సీజ్ చేస్తామని హెచ్చరించారు. అనధికారిక మద్యం విక్రయాలపై నిఘా పెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఎక్సైజ్ కార్యాలయం సిఐ, ఎస్ఐ యుగంధర్ పాల్గొన్నారు.

శామ్‌సంగ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: శామ్‌సంగ్ సెమీకండక్టర్ ఇండియా రీసెర్చ్ తమ తొలి శామ్‌సంగ్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్) ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ప్రారంభించిందని శాంసంగ్ రీజినల్ ఇంచార్జి కె.రాజేష్ కుమార్ తెలిపారు. నగరంలోని శాంసంగ్ స్టోర్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా, ఎస్ఎస్ఐఆర్ కోర్ ఇంజినీరింగ్‌తో పాటు ఏఐ/ఎంఎల్, సైబర్ సెక్యూరిటీ, ఆటోమేషన్, రోబోటిక్స్ రంగాల్లో విద్యార్థులకు ప్రయోగాత్మక పరిజ్ఞానం అందించేందుకు ఐదు ఆధునిక ప్రయోగశాలల అభివద్ధికి మద్దతు అందిస్తోందన్నారు. ఈ చొరవ దేశంలోని మారుమూల ప్రాంతాల యువతను మార్చు, భవిష్యత్తు ఆవిష్కరణలకు ప్రేరక శక్తులుగా తీర్చిదిద్దేందుకు శామ్‌సంగ్ తీసుకుంటున్న నిబద్ధతకు ప్రతిబింబంగా నిలుస్తుందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండే కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు.

శివకుమార్ దంపతులకు సత్కారం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: శ్రీ వాగ్దేవి కూచిపూడి నృత్యాలయ వ్యవస్థాపక కార్యదర్శి, నాట్యాచార్య సప్పా శివకుమార్ దంపతులకు కొండపల్లి శిష్య బృందం ఘన సత్కారం చేశారు. గురు పౌర్ణమిని పురస్కరించుకుని కొండపల్లి పట్టణంలోని ఆయన శిష్యులు అందరూ కలిసి గురువారం రాత్రి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిష్యులంతా కూచిపూడి నాట్యంలో మంచి ప్రతిభ కనబరచాలని ఆశీర్వదించారు.



రైతాంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మద్దిరెడ్డి మాధవరెడ్డి



ప్రజాశక్తి-మైలవరం: రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మద్దిరెడ్డి మాధవరెడ్డి విమర్శించారు. రైతు సంఘం ఐదో మహాసభ మండలంలోని చంద్రగూడెం గ్రామంలో శుక్రవారం జరిగింది. ముందుగా రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించలేదని దీంతో, పెట్టిన పెట్టుబడులు రాక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఎమ్మెస్ స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, సబ్సిడీపై రుణాలు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. తెగుళ్లతో అన్ని రకాల పంటలు పూర్తిగా దెబ్బతింటున్నాయని అన్నారు. రైతు సంరక్షణ కోసం చట్టాలు ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని అమలు చేయటం లేదన్నారు. అనంతరం ఏడు తీర్మానాలను మహాసభ ఆమోదించింది. చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలని, చెరువులకు పడిన గండ్లను పూడ్చాలని, రైతుల పొలాలకు వెళ్తున్న అంతర్గత రోడ్లను అభివృద్ధి చేయాలని, దెబ్బతిన్న బ్రిడ్జిలను వెంటనే మరమ్మతులు చేయాలని, నూజివీడు మామిడి పరిశ్రమ కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని ఈ మహాసభ తీర్మానించింది.

నూతన కమిటీ ఎన్నిక

రైతు సంఘం మైలవరం మండలం అధ్యక్షులుగా రావుల సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా వజ్రాల వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులుగా చిలుకూరు సుబ్బారెడ్డి, సహాయ కార్యదర్శిగా వజ్రాల ధనలక్ష్మి, మరో 14 మందితో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఆళ్ళ అమ్మిరెడ్డి, సేమ్ టు యు జిల్లా కార్యదర్శి సిహెచ్ సుధాకర్, న్యాయవాది రావూరి రమేష్ బాబు, లంక వెంకటేశ్వరరావు, జట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శ్రీనివాస గ్రావిటీ ఫ్రెషర్స్ డే వేడుకలు



ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, క్రమశిక్షణ, నైతిక విలువలను బోధిస్తూ, ఐఐటీ, నీట్ లలో మంచి ర్యాంకులు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని శ్రీ శ్రీనివాసాస్ గ్రావిటీ విద్యాసంస్థల చైర్మెన్ పరుచూరి శ్రీనివాసరావు తెలిపారు. ఒత్తిడి లేని విద్యను అందిస్తూ, కేవలం విద్య ఒక్కటే కాకుండా విద్యార్థులకు ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహిస్తూ వారి సర్వతోముఖాభివద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, నిపుణులైన అధ్యాపక బృందం నిరంతరం కృషి, విద్యార్థుల పట్టుదలతో రాబోయే కాలంలో మంచి ఐఐటీ, నీట్ ర్యాంకులు సాధించి, భారతదేశానికి అందిస్తామని తెలిపారు. మొగల్రాజపురంలోని పీబీ సిద్దార్థ కళాశాల ఆడిటోరియంలో శ్రీ శ్రీనివాసాస్ గ్రావిటీ విద్యాసంస్థల ఫ్రెషర్స్ డే వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. సాంప్రదాయ, పాశ్చాత్య వస్త్రధారణలో, సినిమా పాటలకు నృత్యాలు చేస్తూ, ఆట పాటలతో విద్యార్థులు సందడి చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ విజయవాడలో 2018లో తమ కళాశాలను స్థాపించినప్పటి నుంచి ఐఐటీ, నీట్‌లలో సీట్‌ల సాధనే లక్ష్యంగా విద్యార్థులకు బోధన చేస్తూ, మంచి ర్యాంకులు సాధిస్తూ విజయవాడ ప్రజలను సంతప్తి పరుస్తున్నామని చెప్పారు. ప్రతి సంవత్సరం పది నుంచి పదిహేను ఐఐటీ, ఎన్ఐటీ ర్యాంకులు తీసుకొస్తున్నామని, ఈ సంవత్సరం కూడా మంచి ర్యాంకులు సాధించామని చెప్పారు. 30 సంవత్సరాల క్రితమే శ్రీనివాసా విద్యాసంస్థల పేరుతో ఉయ్యూరులో స్థాపించడం జరిగిందని, అంచెలంచెలుగా ఎదుగుతూ గ్రావిటీ రూపంలో నేడు విజయవాడ, గన్నవరం, ఉయ్యూరు, పామర్రు లో నాలుగు బ్రాంచులు కలిగి ఉందని, కానూరులో కూడా హాస్టల్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డైరెక్టర్ డాక్టర్ పరుచూరి నీలిమ మాట్లాడుతూ గ్రావిటీ విద్యాసంస్థలు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్య బోధనను అందిస్తోందని చెప్పారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-వత్సవాయి: పెనుగంచిప్రోలు గ్రామంలోని విద్యుత్ వినియోగదారులకు, లైన్ మరమ్మతులు, ట్రీ కటింగ్ చేయాల్సి ఉన్నందున ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పెనుగంచిప్రోలు గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

భోజన ప్లేట్లు వితరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన సింగారపు సైదులు, వెంకటలక్ష్మి దంపతులు మరియు వారి కుమారుడు విగ్నేష్ లు గ్రామంలో గల జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో మధ్యాహ్నం భోజనం చేయుటకు పాఠశాల విద్యార్థులకు సుమారు 15 వేల రూపాయలు విలువ గల 200 భోజనం ప్లేట్స్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాణి, విద్యా కమిటీ చైర్మన్ జమలాపురం అప్పుల స్వామి వారిని అభినందించారు.



మాట్లాడుతున్న విద్యుత్ అధికారులు

విద్యుత్ అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి-తిరువూరు

విద్యుత్, విజిలెన్స్ శాఖల అధికారులు తిరువూ రు డివిజన్ పరిధిలో అక్రమ విద్యుత్ వినియో గదారులపై శుక్రవారం దాడులు అక్రమదారులకు రూ.6.24 లక్షలు జరిమానా విధించారు. విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ కుమారి, విద్యుత్ నూజివీడు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో 37 బృందాలుగా ఏర్పడి 2997 గృహ, 461 వ్యాపా ర సముదాయ సర్వీసులను తనిఖీ చేశారు. వాటిలో 298 సర్వీసులకు అదనపులోడు కింద 312 కిలోవాట్లకు రూ.6.24 లక్షలు జరిమానా విధించారు. విజిలెన్స్, విద్యుత్ అధికారులు మాట్లాడుతూ విద్యుత్ సౌర్యం చట్టరీత్య నేర మని, అక్రమంగా విద్యుత్ సౌర్యం చేస్తే క్రిమినల్ కేసులు పెట్టి చట్టరీత్యా తగు చర్యలు తీసుకుం టామన్నారు. ఎవరైనా విద్యుత్ సౌర్యానికి పాల్పడితే 9440812363, 8331014951 నెంబర్లకు సమాచారం ఇచ్చిన వారిని గోప్యంగా ఉంచుతామన్నారు. ఈదాడుల్లో తిరువూరు డిప్యూటీ ఇంజనీర్ రామకృష్ణ, పట్టణ ఏఈ కృష్ణారెడ్డి విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

డెంగ్యూ నివారణ మాసోత్సవ ర్యాలీలు

విజయవాడ రూరల్ : జాతీయ డెంగ్యూ నివారణ మాసోత్సవంలో భాగంగా విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు మురికి నీరు, చెత్త, ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కల్పించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బక్క విగ్గిన్స్, డిప్యూటీ ఎంపిడిఒ ప్రసాద్ , డిఎల్‌పిఓ రాఘవన్, పంచాయితీ కార్యదర్శి జె.రాజేంద్రప్రసాద్, ప్రసాదంపాడు సర్పంచ్ సర్నాల గంగారత్నం, సర్నాల బాలాజీ, బొప్పన హరికృష్ణ, గూడవల్లి నరసింహారావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మైలవరం:** మండలంలో ని కీర్తిరాయనగూడెంలో డెంగ్యూ నివారణ మాసోత్సవ ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి దొండపాటి రాము మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎప్పటికప్పుడు చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని గోరువెచ్చని నీటిని తాగాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధుల బారి నుండి రక్షించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి దొండపాటి విజయకుమార్, చనుమోలు శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ ధనలక్ష్మి పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని అన్ని గ్రామ సచివాలయాల్లో శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్యం, వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తత గురించి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించారు. మలేరియా, డెంగ్యూ ఇతర వ్యాధులను ప్రేరేపించే దోమలు, ఇతర క్రిమి కీటకాల నుండి ప్రబలే వ్యాధులు మరియు నివారణ చర్యల మీద ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి గ్రామ సర్పంచ్ బి కవిత, విజయవాడ రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ చైతన్య పాల్గొన్నారు. **కంచికచర్ల:** ప్రపంచ జనాభా దినోత్సవం, డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా కంచికచర్లలో శుక్రవారం అవగాహన ర్యాలీ జరిగింది. రాష్ట్రీయ బాలల స్వస్థ్య కార్యక్రమం ప్రోగ్రాం ఆఫీసర్ మాధవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే అంటువ్యాధులు డెంగ్యూ మలేరియా వంటి వాటిపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. దోమలు వద్ధి చెందకుండా ఇంటి పరిసరాల్లో నీరు నిలవకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు బారిన పడకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరసింహారావు, ఎంపీడీవో లక్ష్మి కుమారి, కంచికచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ మధురిమ, హెల్త్ సూపర్వైజర్ జీవి రాఘవేంద్ర రావు, యూనిట్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్‌రావు, పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, హెల్త్ విజిటర్ బి. సౌరీలమ్మ పాల్గొన్నారు. **నందిగామ:** నందిగామలో శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో నీరు నిలవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డిఓ బాలకృష్ణ, ఎమ్మార్వో సురేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ జి లోవరాజు, పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏచూరి రాము, కాసర్ల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



ప్రసాదంపాడు ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ లక్ష్మీశ



సోమయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-చల్లపల్లి : మండలం కొత్త మాజేరు గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ సభ్యులు యార్లగడ్డ సోమయ్య (85) వయోభారం, అనారోగ్య సమస్యలతో స్వగృహంలో గురువారం మృతిచెందారు. ఆయనకుభార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. సోమయ్య ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో సభ్యుడిగా కొనసాగుతూ పార్టీ విభజనానంతరం సిపిఎం సభ్యుడుగా తుది శ్వాస వరకు నడిచారు. జమిందార్ మిగుల భూముల పంపిణీ పోరాటంలో చంద్ర రాజేశ్వరరావు, గుంటూరు బాపయ్యలతో కలిసి పాల్గొన్నారు. పంచాయతీ పరిధిలోని పాత మాజేరు,పచ్చర్లంక గ్రామంలో పేదల గహ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే పాటూరు రామయ్యతో కలిసి కషి చేశారు. కొత్త మాజే రులో కృష్ణా కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ గా,పంచాయతీ వార్డు నంబర్ గాపనిచేశారు. సోమయ్య మరణ వార్త తెలుసు కొన్న మండల సిపిఎం కార్యదర్శి యద్దనపూడి మధు, సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు, మహమ్మద్ కరీముల్లా, గోళ్ల సాంబశి వరావులు ఆయన పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. సోమయ్య మృతిపట్ల జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శీలం నారాయణరావు సంతాపం తెలియజేసి కుటుంబానికి సానుభూతి ప్రకటించారు. అంతిమయాత్రలో గ్రామ సర్పంచ్ నాంచారమ్మ, గ్రామ ప్రముఖులు కల్లేపల్లి లక్ష్మీనారాయణ గ్రామస్తులు పాల్గొన్నారు.



అవయవదానం అందరికీ స్ఫూర్తి

- విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య

ప్రజాశక్తి - విజయవాడ : రోడ్డు ప్రమాదంలో జీవన్మృతుడిగా మారినా ఎనిమిది మంది జీవితాల్లో వెలుగులు నింపిన శొంఠి జ్యోతిర్ భాను నివాసానికి శుక్రవారం విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య వెళ్లి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అవయవదానానికి గౌరవ సూచికంగా కుటుంబ సభ్యులను సత్కరించి, జీవన్‌దాన్ ధ్రువీకరణపత్రాన్ని అందజేశారు. జీవన్‌దాన్ పథకం కింద రూ.10 వేల అంత్యక్రియల సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆర్‌డీవో మాట్లాడుతూ ఓ గొప్ప వ్యక్తిని కోల్పోయిన ఆ కుటుంబం విషాదంలోనూ అవయవదానానికి ముందుకురావడంతో ఎన్నో జీవితాల్లో వెలుగులు నిండాయని, ఈ కుటుంబ సభ్యులు అవయవదానం ప్రాధాన్యతను తెలియజేయడంతో పాటు ప్రజల్లో స్ఫూర్తిని నింపారని పేర్కొన్నారు. అవసరమైన వారికి జీవితపు అమూల్యమైన బహుమతిని అందించడానికి స్ఫూర్తిని వ్యాపింప చేశారని పేర్కొన్నారు

కాలుష్య రహిత ప్లాస్టిక్ ఉత్పత్తులకు ప్రోత్సాహం

- ఎక్స్‌పో ప్రారంభోత్సవంలో కలెక్టర్ లక్ష్మీశ



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మారుతున్న వాతావరణ పరిస్థితులను దష్టిలో పెట్టుకుని కాలుష్య రహిత ప్లాస్టిక్ ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ కోరారు. నగరంలోని ఎస్ ఎస్ కన్వెన్షన్ సెంటర్ లో "సౌత్ ఇండియా ప్లాస్టిక్, ప్యాకేజింగ్, ప్రింటింగ్ ఎక్స్పో" ను రాష్ట్ర 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పర్యావరణానికి మేలు చేసే ఎకో ఫ్రెండ్లీ ఉత్పత్తులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. పునర్వినియోగ, బయోడిగ్రేడబుల్, హానికారక రసాయనాలు లేని ఉత్పత్తులను ప్రోత్సహించడం వల్ల మట్టి, నీరు, గాలి కాలుష్యం తగ్గుతుందన్నారు. పర్యావరణ హిత ఉత్పత్తులను తయారు చేసేందుకు అవసరమైన యంత్ర పరికరాలతో కూడిన 80 స్టాల్స్ ఎక్స్‌పోలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నగరం చుట్టుపక్కల ఉన్న ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ఈ ఎక్స్ పో ను సందర్శించి పర్యావరణహిత ఉత్పత్తులను తయారు చేసేందుకు ముందుకు రావాలని కోరారు. 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో భాగంగా బయోడిగ్రేడబుల్ ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, వ్యాపారవేత్త కాకాని తరుణ్, హోటల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్.వి.స్వామి సహా పలువురు వ్యాపార ప్రముఖులు పాల్గొన్నారు.

పంటబోదెల ఆక్రమణలు

- సాగునీరందక బీడులుగా పొలాలు

ప్రజాశక్తి-చల్లపల్లి : పంట బోదులు ఆక్రమణకు గురికావడంతో దిగువ రైతులకు సాగునీరు అందక పంట పొలాలు బీడుగా మారే ప్రమాదం పొంచి ఉందని చివరి భూముల రైతులు ఆందోళన చెందుతున్నారు. చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని ఏడో వార్డులో పంట బోదెపై పశువుల పాకలను ఏర్పాటు చేయడం వలన సాగునీరు దిగువకు పారుదల కానీ పరిస్థితి ఏర్పడింది. పేద ప్రజలకు ఆనాడు జమీందారు భూముల పంపిణీలో భాగంగా ఒక్కొక్క కుటుంబానికి 25 సెంట్లు చొప్పున 500 పేద కుటుంబాలకు ప్రభుత్వం పంపిణీ చేసింది. కమ్యూనిస్టుల పోరాటంతో సాధించుకున్న ఆ భూములకు నీరు అందక బీడు భూములుగా మారుతున్నాయని రైతులు తెలిపారు. ఎగువ నుండి సాగునీరు దిగువ వరకు వెళితే తప్ప సాగు చేయని పరిస్థితి ఏర్పడింది. దిగువ పొలాలలో నాట్లు వేసిన సాగుకు నీరు అందక, పంట పండక వ్యవసాయ ఖర్చులు కూడా రావని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్ డ్రైనేజీ, రెవెన్యూ, పంచాయతీ అధికారులకు రైతులు ఎన్ని మొరపెట్టుకున్నా ఫిర్యాదులు చేసినా ఎవరు స్పందించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.



కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : కూటమి ప్రభుత్వంతో ప్రజలకు సుపరిపాలన అందుతోందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఏపీఎస్‌ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు అన్నారు. మండలంలో ఎమ్మెల్యే రాము, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. మండలం లోని వడ్లమన్నాడు, రెడ్డిపాలెం, వేమవరం గ్రామాల్లో సుపరి పాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని నాయకులు నిర్వహించారు. ఏడాది పాలలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము, కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ కూటమి ఏడాది పాలనలో రాష్ట్రంలోని గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సాయన పుష్పావతి , మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి, టిడిపి నాయకులు పోలవరపు వెంకటరావు,సురగని ప్రసాద్, కొడాలి రామరాజు పాల్గొన్నారు.



సుపరిపాలనలో పాల్గొన్న ఎంఎల్ఎ వెనిగండ్ల, కొనకళ్ల నారాయణరావు

సిటీ ఆఫ్ విక్టరీకి సమిష్టి కృషి అవసరం : కలెక్టర్



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాష్ట్ర నవ్య రాజధాని అమరావతికి గేట్ వే విజయవాడను సిటీ ఆఫ్ విక్టరీగా తీర్చిదిద్దడంలో, ఎన్‌టిఆర్ జిల్లా సమగ్రాభివద్ధిలో మీడియా పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. యోగాంధ్ర విజయవంతం నేపథ్యంలో శుక్రవారం నగరంలోని గురునానక్ కాలనీ శుభలగ్నం వేదికలో జరిగిన మీడియా ప్రతినిధుల ఆత్మీయ సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడారు. యోగాంధ్ర విజయవంతానికి మీడియా విశేష కషిచేసిందన్నారు. వైబ్రెంట్ విజయవాడతో పాటు జిల్లా అన్ని రంగాల్లోనూ అభివద్ధి సాధించేందుకు ఇదేవిధమైన చేయూత నందించాలని పేర్కొన్నారు. మీడియా వార్తలు, కథనాలతో ప్రజల్లో యోగా ఔన్నత్యంపై మంచి అవగాహన ఏర్పడిందని, యోగాంధ్ర కార్యక్రమ రూప కల్పన ఉద్దేశాలు, లక్ష్యాలు ప్రజలకు చేరువచేసేందుకు దోహదం చేశాయన్నారు. జిల్లాలో పర్యాటక రంగ అభివద్ధికి అపార అవకాశాలున్న నేపథ్యంలో కొత్త టూరిజం సర్క్యూట్లపై దష్టిపెడుతున్నామని, టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం అభివద్ధికి దార్శనిక ప్రణాళికలు రూపొందించామని వివరించారు. మూలపాడు బటర్‌ఫ్లై పార్క్- జీవవైవిధ్య పార్కు, బుద్ధిస్ట్ సర్క్యూట్, కొండపల్లి బొమ్మల ఎక్స్‌పీరియన్స్ సెంటర్ తదితరాలకు కషిచేస్తున్నట్లు వివరించారు. ఫ్లోటింగ్ యోగా, త్రికోణ ఆసనాల్లో ప్రపంచ రికార్డులు సాధించిన టీమ్ ఎన్‌టీఆర్ సారథి, కలెక్టర్ డా. జి.లక్ష్మీశను జర్నలిస్టులు సత్కరించారు. ఈకార్యక్రమంలో డీఐపీఆర్‌వో కేవీ రమణరావు, డీపీఆర్‌వో ఎస్.మోహనరావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, పబ్లిసిటీ సూపర్‌వైజర్ వీవీ ప్రసాద్, వివిధ మీడియా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



చేనేతలకు బకాయిలు వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం రాయ్ నగర్ కల్యాణ మండపంలో గురువారం కష్ణాజిల్లా 26వ మహాసభలు జరిగాయి. 35 మంది కౌన్సిల్ సభ్యులును ఇద్దరు కాండిడేట్ సభ్యులును మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. కష్ణాజిల్లా కార్యవర్గ సభ్యులుగా చెరుకు శ్రీనివాసరావు, హనుమాల సురేంద్రనాథ్ బెనర్జీ,పేరిశెట్టి ఉమాకాంతం, గుత్తికొండ రామారావు, కాట్రగడ్డ రామచంద్ర జోషి, మున్నంగి నరసింహారావు, మల్లిపెద్ది రత్నకుమారి , ఆహ్వానితులుగా గూడపాటి ప్రకాష్ బాబు, మాలేంపాటి కాంచన రావు లను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఏన్నకుంది. గన్నవరం సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో నార్ల వెంకటేశ్వరావు మహాసభలు చేసిన తీర్మానాలను వెల్లడించారు. వ్యవసాయ ప్రాథమిక పరపతి సంఘాలకు వెంటనే ఎన్నికలు జరపాలని, బుడమేరు లోని ఆక్రమాలను తొలగించి విజయవాడ నుండి కొల్లేరు సరస్సులో కలిసే ప్రవాహం సాఫీగా జరగాటానికి అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాలని,, చేనేత కార్మిక సంఘాలకు ప్రభుత్వం చెల్లించాల్సిన వివిధ పథకాల బకాయిలు రు 177 కోట్లు వెంటనే విడుదల చేయాలని మహాసభలో తీర్మానం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం సిపిఐ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ బుద్ధప్రసాద్

'క్రాంతి' కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-చల్లపల్లి : విద్యార్థులు సాంకేతిక విద్యా రంగంలో నిపుణులుగా ఎదగాలని అవనిగడ్డ సభ్యు లు మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం చల్లపల్లిలోని విజయ క్రాంతి జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగిస్తూ ఇంటర్ విద్యార్థులు ప్రతిభతో పాటు కమ్యూనికేషన్స్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు అలవర్చు కోవాలని సూచించారు. ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, ఎంపీపీ కోట విజయ రాధిక, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, సిఐ కే.ఈశ్వరరావు, ఎస్.వీ.ఎల్ క్రాంతి విద్యాసంస్థల చైర్మన్ దుట్టా ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపాల్ దుట్టా శివప్రసాద్ పాల్గొన్నారు.

సురక్షిత మంచినీరు సరఫరా చేయాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గ్రామంలో సురక్షిత మంచి నీటిని సరఫరా చేయాలని ఎంపీడీవో ఎండి ఇమ్రాన్ అన్నారు. మండలంలోని వడ్లమన్నాడు గ్రామంలో శానిటే షన్‌లో భాగంగా ఓహెచ్ ఎస్ఆర్ ట్యాంక్ నందు క్లోరినేషన్ ఎలా జరుగు తుందో పరిశీలించి, అనంతరం డ్రై వేస్ట్, వెట్ వేస్ట్ సెగ్రిగేషన్ ఎలా జరుగుతుందో గమనించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటికల జ్యోతిలత, ఉప సర్పంచ్ గరికపాటి రాంబాబు, పంచాయతీ కార్యదర్శి బివి రమణ, సిబ్బంది పాల్గొన్నారు.



క్లోరినేషన్ పరిశీలిస్తున్న ఎంపిడిఒ

అడ్డగోలుగా స్మార్ట్‌మీటర్లు బిగింపు


స్మార్ట్‌మీటర్లు బిగించేందుకు వచ్చిన సిబ్బంది

ప్రజాశక్తి-విజయవాడ: ప్రజల అనుమతి లేకుండా 31వ డివిజన్ అంబేద్కర్ కాలనీలో ఇళ్లకు అడ్డగోలుగా స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు. స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతిరేకించిన ములకలపల్లి జోసెఫ్, సిహెచ్ కృష్ణారావు, కళావతి, కిరణ్‌కుమార్ల ఇళ్లకు సిబ్బంది విద్యుత్ కనెక్షన్‌ను తొలగించారు. దీంతో విద్యుత్ భారాలు, స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ అంబేద్కర్ కాలనీలో స్థానిక ప్రజలతో కలిసి సిపిఎం నాయకులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ సభ్యులు ఎం.బాబురావు మాట్లాడుతూ అంబేద్కర్ కాలనీలో నిరుపేద దళిత కుటుంబాలకు బలవంతంగా స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని తెలిపారు. విద్యుత్తు అధికారులు ఇంటింటికి తిరుగుతూ మీటర్ రిపేరు వచ్చిందని, పాత మీటర్ తొలగించి స్మార్ట్ మీటర్ బిగిస్తున్నామని చెబుతున్నారన్నారు. ఇళ్లకు స్మార్ట్ మీటర్ల వద్దని అడ్డగించిన ప్రజల ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం దుర్మార్గమన్నారు .దీనిపై ఉన్నత అధికారులకు ఫోన్ చేసి ప్రశ్నించగా ఇళ్లకు విద్యుత్ వైర్లు కలిపామని చెప్పారన్నారు. ప్రజలు ఇళ్లల్లో లేని సమయం చూసి దొంగచాటుగా స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం 31వ డివిజన్ కార్యదర్శి జి.నాగరాజు, నాయకులు జి.మోతి, కిరణ్ కుమార్, సిహెచ్.కృష్ణారావు, ఎం.బాబురావు, ఎస్.ప్రసాద్, మణిమ్మ, విమల, కళావతి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ భారాలపై సంతకాల సేకరణ


ప్రజల నుండి సంతకాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-నందిగామ: పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని నందిగామలో శుక్రవారం సిపిఎం నాయకులు ప్రజల నుండి సంతకాలు సేకరించారు. సిపిఎం జిల్లా నాయకులు కోట కళ్యాణ్ మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు మళ్లీ పెంచబోమని కూటమి పార్టీలు ఎన్నికల్లో హామీ ఇచ్చాయన్నారు. కానీ ఏడాదిగా విద్యుత్ బిల్లులు విపరీతంగా పెంచిందన్నారు. రూ.15,485 కోట్ల సర్దుబాటు ఛార్జీల భారం జనంపై వేశారని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానానికి భిన్నంగా ఛార్జీలు పెంచడం సరికాదన్నారు. గత ప్రభుత్వం రూ.1750 కోట్లు ముడుపులు తీసుకుని అదానీ సంస్థతో 25 ఏళ్ల పాటు అధిక రేట్లకు సోలార్ విద్యుత్ సరఫరా చేసే ఒప్పందాన్ని సెకి సంస్థ ద్వారా చేసుకున్నారని తెలిపారు. దీనివలన లక్షా 20వేల కోట్ల రూపాయల భారం వినియోగదారులపై పడుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఈ అవినీతి ఒప్పందాన్ని రద్దు చేయకుండా కొనసాగించడం ప్రజలకు పెనుభారం మోపిందన్నారు. ఇప్పటికైనా ఈ ఒప్పందాన్ని రద్దు చేయాలని, కార్పొరేట్ సంస్థలతో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను పునః సమీక్షించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లను పగలకొట్టాలని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టిడిపి నేతలు పిలుపునిచ్చారని, కానీ మాటతప్పి కూటమి ప్రభుత్వం అదానీ సంస్థకు చెందిన అవే స్మార్ట్ మీటర్లను బిగిస్తున్నదని తెలిపారు. ఇప్పటికే వ్యాపార సంస్థలకు స్మార్ట్ మీటర్లు పెట్టి భారీగా బిల్లులు వసూలు చేస్తున్నారని, నివాస గహాలకు కూడా పెడుతున్నారని తెలిపారు. ఈ మీటర్ల ఖరీదు కూడా వినియోగదారుల నుండి వసూలు చేస్తామని నోటిఫికేషన్లో పేర్కొన్నారని తెలిపారు. అన్నిరకాల విద్యుత్చార్జీలు పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్మార్ట్మీటర్లు బిగించవద్దన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, బిగించిన స్మార్ట్‌మీటర్లు తొలగించాలని డిమాండ్ చేశారు. అదానీ సంస్థతో చేసుకున్న సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అధిక ధరలతో వివిధసంస్థలతో గతంలో చేసుకున్న ఒప్పందాలనరద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చనుమ్మోలు సైదులు, సిపిఎం నందిగామ కార్యదర్శి కటారపు గోపాల్, సిపిఎం నాయకులు గోపినాయక్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మీడియేషన్ సెంటర్ ద్వారా కేసులను పరిష్కరించుకోవాలి : జడ్జి

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ కోర్టుల ప్రాంగణంలో మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ 16వ అదనపు జిల్లా జడ్జి పి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, ఏర్పాటు చేసిన మీడియేషన్ సెంటర్‌పై కక్షిదారులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రియాజ్ పాల్గొని మాట్లాడుతూ రెండు వర్గాల మధ్య, కక్ష దారుల మధ్య ఉన్న అఘాదాన్ని తొలగించి మధ్య వర్తిత్వం ద్వారా వారికి తెలియపరచి వారిని రాజీ పడే విధముగా చేయటమే ఈ మీడియేషన్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. మధ్యవర్తిత్వం యొక్క లక్ష్యం వివాదాస్పదమైన అంశాలను పరిశీలించి ఇరువర్గాలకు ఆమోదయోగ్యమైన రాజీ చేయటమే ఈ మీడియేషన్ యొక్క లక్ష్యమన్నారు. మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నెగంటి జీవరత్నం మాట్లాడుతూ ఇరువర్గాల కక్షిదారుల యొక్క రాజీమార్గమే రాజ మార్గమని అందుకు ఖర్చు సమయం వృధా కాకుండా స్నేహపూరితమైన వాతావరణంలో అందరూ కలసి ఉండవచ్చునని అన్నారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ కార్యక్రమంలో బార్ ట్రెజరర్ మాడుగుల స్టాలిన్ బాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ వేల్పుల కిషోర్, దారెల్లి అరుణ్ కుమార్, కస్తాల చరణ్, తాడేపల్లి కాంతారావు, మాజీ ఏపీపీ నంద్రు శ్రీరామ్ మూర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జడ్జి కక్ష దారులకు రాజి చేసుకునేందుకు కరపత్రాలను పంపిణీ చేశారు.


మీడియేషన్ సెంటర్‌పై అవగాహన కల్పిస్తున్న జడ్జి రియాజ్

ఆదమరిస్తే అంతే..!

ప్రజాశక్తి-గంపలగూడెం: గంపలగూడెం కట్టలేరు రహదారి ధ్వంసమైన నేపథ్యంలో గత ఏడు సంవత్సరాల క్రితం తాత్కాలిక రహదారి ఏర్పాటు కాగా అది కూడా నేడు అధ్వానంగా తయారైంది. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిపై ప్రజల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులు, లారీలు, ఆటోలు, ఇంకా ఇతర వాహనాలు ప్రయాణిస్తుంటాయి. వీటికి తోడు ఉదయం, సాయంత్రం స్కూల్ బస్సులు తిరుగుతూ ఉంటాయి. ఇటువంటి పరిస్థితుల్లో రహదారి గుంతలతో ప్రమాదకరంగా మారింది. ఒక్కో సందర్భంలో ఎదురెదురుగా వాహనాలు వస్తే ఇబ్బందికరంగా మారింది. కనుమూరు, నారికంపాడు, వినగడప, అనుములలంక, కొత్తపల్లి తదితర గ్రామాల నుండి నిత్యం విద్యార్థులు ప్రయాణం చేస్తుంటారు. ప్రస్తుతం ఈ రహదారిపై భారీగా గుంతలు పడటంతో ఏ మాత్రం పొరపాటు జరిగినా బస్సు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. ఎప్పటికప్పుడు మరమ్మతులు చేసినప్పటికీ ఈ రహదారిపై అనుమతికి మించి కంకర లోడు టిప్పర్లు ప్రయాణించడం వల్ల కొద్ది రోజులకే గుంతలు పడుతున్నాయి. రోడ్డు పరిస్థితి ఇంత అధ్వానంగా ఉన్నప్పటికీ రోడ్లు భవనాల శాఖ అధికారులు పత్తా లేరని విమర్శలు ఉన్నాయి. వంతెన నిర్మాణం ఎలా ఉన్నా ఎదురెదురు వాహనాలు ప్రయాణించేందుకు సమస్యలు తలెత్తకుండా అవకాశం కల్పించాలని, తీవ్రస్థాయిలో ఏర్పడిన గుంతలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు ముక్తకంఠంతో కోరుతున్నారు.



ద్విచక్ర వాహనాలు వేలం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఎక్స్ఛేంజ్ శాఖ స్వాధీనం చేసుకున్న వాహనాల వేలం పాటలు శుక్రవారం పట్టణంలోని ఎక్సైజ్ ప్రొబిషన్ శాఖ కార్యాలయంలో నిర్వహించారు. వేలం ప్రక్రియ ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమై మధ్యాహ్నం వరకు కొనసాగింది. వివిధ రకాల వాహనాలు, ద్విచక్ర వాహనాలు ఈ వేలంలో నిర్వహించారు. వేలం ప్రక్రియలో కొంతమంది పాల్గొన్నారు. ఆసక్తికరమైన పోటీ మధ్య కొన్నివాహనాలు మార్కెట్ రేటుకంటే తక్కువ ధరకు విక్రయించబడ్డాయి. వేలం ద్వారా ప్రభుత్వ ఖజానాకు కొంతవరకు ఆదాయం సమకూరినట్లు ఎక్సేంజ్ శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్స్ఛేంజ్ శాఖ అధికారులు అసిస్టెంట్ సూపర్వైజర్ విజయవాడ ఆర్ వి రామశివ, జగ్గయ్యపేట ఇన్స్పెక్టర్ బి గురవయ్య మాట్లాడుతూ శాసనబద్ధంగా స్వాధీనం చేసుకున్న వాహనాలను పారదర్శక విధానంలో విక్రయించడమే లక్ష్యంగా వేలం నిర్వహించాం. తద్వారా పౌరులకి కూడా సరసమైన ధరకు వాహనాలు లభించాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ప్రొహిబిషన్ ఎక్స్ఛేంజ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణా మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని చిల్లకల్లు గ్రామం వైరా రోడ్‌లో గల పందిబోతు సురేష్ ఇంటిలో అక్రమంగా నిల్వ చేసిన 114 తెలంగాణ మద్యం బాటిల్స్ ను ఎక్సైజ్ సీఐ గురవయ్య సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. పందిబోతు సురేష్ ను అరెస్ట్ చేసి స్థానిక కోర్టు లో హాజరు పర్చగా అతనికి 14 రోజులు జుడిషల్ రిమాండ్ విధించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై శేఖర్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

సోనీ ఇయర్‌బడ్స్ విడుదల

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: సోనీ ఇండియా డబ్ల్యూఎఫ్-సీ710ఎన్ ట్రూలీ వైర్‌లెస్ నాయిస్ క్యాన్సిలింగ్ ఇయర్‌బడ్‌లను విడుదల చేసినట్లు సంస్థ మార్కెటింగ్ హెడ్ శ్రీనివాసన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో సోనీ నాయిస్ క్యాన్సిలింగ్ టెక్నాలజీ, ఎక్కువ కాలం వచ్చే బ్యాటరీ, ఏఐతో అధిక కాల్ క్వాలిటీ వంటి ఫీచర్లు ఉన్నాయని తెలిపారు. డబ్ల్యూఎఫ్-సీ710ఎన్ ఇయర్‌బడ్‌లు అత్యుత్తమ శబ్ద నాణ్యత, ఆకర్షణీయమైన రంగులతో వస్తాయన్నారు.

వైసిపి ఎస్‌సి సెల్ అధ్యక్షునిగా గంగులు

ప్రజాశక్తి-మైలవరం: వైసిపి మైలవరం మండల ఎస్సీ సెల్ అధ్యక్షునిగా పుల్లూరుకు చెందిన సగ్గుర్తి గంగులు నియమితులైనట్లు ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల అధ్యక్షులు గర్నెపూడి వెంకటరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, వైసిపి నాయకులు చిలుకూరి రామిరెడ్డి సమక్షంలో నియామక పత్రాన్ని అందుకున్నట్లు తెలిపారు.

ఎపిపిటిడి ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఎపిపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ 74వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని జగ్గయ్యపేట డిపో ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం వద్ద జెండా వందనం, కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి పసుపులేటి శ్రీనివాస్, రీజనల్ నాయకులు షేక్ హిమామ్, డిపో కార్యదర్శి ఆనంద్, చిలకా నాగేశ్వరరావు, విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు నంబూరి చలపతిరావు, డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జె సాంబశివరావు, షేక్ జిలాని పాల్గొన్నారు.

గుండెపోటుతో ట్రాలీలోనే డ్రైవర్ మృతి

ప్రజాశక్తి-నాదెండ్ల (పల్నాడు జిల్లా): ట్రాలీ డ్రైవర్ గుండెపోటుతో మృతిచెందిన సంఘటన మండలంలోని గణపవరం గ్రామంలో చోటుచేసుకుంది. నాదెండ్ల ఎస్సై జి. పుల్లారావు తెలిపిన వివరాలు ప్రకారం ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలం వావిరాల గ్రామానికి చెందిన దంతాల వీరభద్రయ్య (60) చిలకలూరిపేటలోనే ఒక ట్రాలీకి డ్రైవర్గా పనిచేస్తున్నాడు. గురువారం వావిరాల గ్రామం నుండి చిలకలూరిపేట వచ్చి ట్రాలీని తీసుకొని నరసరావుపేటలో మిషన్ ఎక్కించుకొని గణపవరంలో మిల్లులో మిషన్ దించేందుకు వచ్చాడు. కూలీలు లేకపోవడంతో ట్రాలీని మిల్లులోనే పెట్టి ఓనర్‌కు ఫోన్ చేసి తనకు ఆరోగ్య సమస్య ఉందని తెలపడంతో ఓనర్ బజార్‌కి వెళ్లి టాబ్లెట్లు తెచ్చుకొని వేసుకోమని చెప్పారు. దీంతో వీరభద్రయ్య బయటికి వెళ్లి గ్యాస్ ట్రబుల్ టాబ్లెట్లు తెచ్చుకొని వేసుకుని ట్రాలీలో పడుకున్నాడు. మధ్యాహ్నం సమయంలో ట్రాలీ ఓనర్ ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తలేదు. ట్రాలీ వద్దకు వచ్చి చూడగా వీరభద్రయ్య ట్రాలీలోనే మృతిచెంది కనిపించాడు. వీరభద్రయ్యకు భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు.

ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే చర్యలు : ఎస్ఐ

ప్రజాశక్తి-కంచికచర్ల: పాసింజర్లతో వెళుతున్న ఆటోలు ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే చర్యలు తప్పవని కంచికచర్ల ఎస్సై బి రాజు హెచ్చరించారు. స్థానిక ఆర్టిసి బస్టాండ్ ఎదురుగా 65 నెంబర్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తూ రోడ్డుపై అడ్డదిడ్డంగా ఆటోలు నిలిపి ఫోన్లో మాట్లాడుతున్న ఆటో డ్రైవర్ల వద్ద నుంచి ఫోన్లు సీజ్ చేశారు. అదేవిధంగా ఉదయం సమయంలో స్కూల్స్ కాలేజీకి వెళ్లే సమయంలో బస్టాండ్ చుట్టు ఆకతాయిగా కూర్చున్న వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరికలు జారీ చేశారు. ఆటో డ్రైవర్లు విధిగా లైసెన్సు వాహన కాగితాలు ఇన్సూరెన్స్ తో పాటు యూనిఫాం కూడా ఉండాలన్నారు. వాహన కాగితాలు లేకపోతే వాహనాలు సీజ్ చేయటం జరుగుతుందన్నారు. బస్టాండ్ ఎదురుగా వాహనాలు నిలపరాదని ఆర్టీసీ బస్సులకు ఇబ్బంది కలిగించే ఆటో డ్రైవర్ల పై ఉక్కు పాదం మోపుతానన్నారు . బస్టాండ్ వద్ద ప్రతిరోజు పోలీస్ నిఘ ఉంటుందని ట్రాఫిక్ అంతరాయం కలిగించే ఆటో డ్రైవర్ల పై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు

స్క్రీన్ అకాడమీ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: భారతీయ సినిమాలో కొత్త ప్రతిభను ప్రోత్సహించటమే లక్ష్యంగా లాభాపేక్ష లేని కార్యక్రమం అయిన స్క్రీన్ అకాడమీని స్క్రీన్ ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధి కె.వాసు ఒక ప్రకటనలో తెలిపారు. కేన్స్, ఆస్కార్ విజేతలు, గునీత్ మోంగా, పాయల్ కపాడియా, రెసుల్ పూకుట్టి, ప్రముఖ స్క్రీన్ రైటర్ అంజుమ్ రాజబలి వంటి వారు మార్గదర్శకులుగా తమ సేవలను అందిస్తారని అన్నారు. ఈ అకాడమీ, అగ్రశ్రేణి చలనచిత్ర సంస్థలతో కలిసి పని చేయనుందని తెలిపారు. లోధా ఫౌండేషన్ వ్యవస్థాపక పోషకుడు అభిషేక్ లోధా మద్దతుతో స్థాపించబడిన స్క్రీన్ అకాడమీ, వారి చలనచిత్ర పాఠశాలలు నామినేట్ చేసిన విద్యార్థులకు ఏటా పోస్ట్ గ్రాడ్యుయేట్ ఫెలోషిప్‌లను అందిస్తుందని తెలిపారు.

బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని సీతారామపురంనకు చెందిన గంధం పద్మ ఇంట్లో శుక్రవారం గ్యాస్ సిలిండర్లు లీకేజీ కారణంగా అగ్నిప్రమాదం జరగడంతో ఇల్లు దగ్ధమైంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పద్మ కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి తగిన సాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, 9వ వార్డు కౌన్సిలర్ పేరం సైదేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పి4



ఘంటసాల మండలంలో మాట్లాడుతున్న అధికారి సాయిబాబు



గుడ్లవల్లేరు మండలంలో...

ప్రజాశక్తి-ఘంటసాల : పేదరిక నిర్మూలనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పి4 కార్యక్రమాన్ని చేపట్టినట్లు నియోజ కవర్గ ప్రత్యేకాధికారి పెనుమూడి సాయిబాబు పేర్కొ న్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ వెల్ఫేర్, మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యానికి అనుగుణంగా ప్రతీ ఒక్కరూ పనిచేయాలన్నారు. పేద వర్గాలను గుర్తించి వారిని బంగారు కుటుంబాలుగా ఎంచుకుని 'దత్తత తీసుకునేలా మార్గదర్శిలు గుర్తించాల న్నారు. ఆయా బంగారు కుటుంబాలను దత్తత తీసుకుని వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ ఉద్యోగులు చొరవ చూపాలన్నారు. గతంలో ఎన్ఆర్ఐలు గ్రామాలను దత్తత తీసుకుని అభివృద్ధి చేశారని, ప్రస్తుతం అదే రీతిలో బంగారు కుటుంబాలను మార్గదర్శిలు దత్తత తీసుకుని వారికి సౌకర్యాలు కల్పించేలా కషి చేయాలన్నారు. ఘంటసాల మండలంలోని 13 సచివాలయాల పరిధిలోని ఉద్యోగులు తప్పనిసరిగా గ్రామంలోని మార్గదర్శిల ఎంపికలో శ్రద్ధ చూపాలని తెలిపారు. విధులను బాధ్యతగా నిర్వహించాలని, పేద వర్గాలకు మేలు చేసేందుకు మీవంతు కషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివద్ధి అధికారి సుబ్బారావు, తహసీల్దార్ బి.విజయప్రసాద్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి- గుడ్లవల్లేరు :** మండల పరిషత్ కార్యాలయంలో పి 4 మార్గదర్శి – బంగారు కుటుంబం పై ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ ఎండి ఇమ్రాన్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సంబంధిత అధికారులు ఆయా కుటుంబాలను పర్సనల్‌గా వెళ్ళి కలిసి వారికి ఎటువంటి తోడ్పాటు కావాలో తెలుసుకోవాలని సూచించారు. డిప్యూటీ ఎంపీడీవో ఏజెఎల్ నరసింహారావు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ నగదు జమ చేయాలి

ప్రజాశక్తి-గన్నవరం : రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని చెబుతున్న కూటమి ప్రభుత్వం.. ఆచరణలో అన్నదాతసుఖీభవ ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తుందని ఏపీ రైతు సంఘం నాయకులు నల్లూరి ధర్మారావు విమర్శించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. వ్యవసాయ సీజన్ ప్రారంభమైన ఇంతవరకు రైతు ఖాతాల్లో డబ్బులు పడలేదన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని మాటల్లో చెబుతుంది కానీ చేతల్లో చూపడం లేదన్నారు. అన్నదాతసుఖీభవ ఎకరానికి 20,000 ఇవ్వకుండా వారిని కంగ దీస్తుందన్నారు. చేతిలో డబ్బులు లేక, బ్యాంకులు రుణాలు ఇవ్వక, రైతు భరోసా రాక వ్యవసాయం ఎలా చేయాలో అర్థం కాని పరిస్థితిలో రైతులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గన్నవరం నియోజకవర్గంలో వేలాదిమంది రైతులు ఉన్నారని, వారిలో పేద రైతులు, కౌలుదారులు 90 శాతం ఉన్నారని చెప్పారు. వారికి బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించడం సకాలంలో రైతు భరోసా చెల్లించడం చేస్తే వ్యవసాయం చేసి దేశాన్ని పచ్చగా నిలబెడతారన్నారు. అయితే రైతు పండించిన ధాన్యానికి డబ్బులు చెల్లించని పరిస్థితి గత ఏడాది చూసామన్నారు. ఈ ఏడాది దాళ్వా ధాన్యం తోలిన రైతులకు కొంతమందికి ఇంతవరకు డబ్బులు పడలేదన్నారు. రసాయన ఎరువులు రేట్లు పెంచిన విధంగా రైతు పండించిన ధాన్యానికి ధర పెంచడం లేదన్నారు. మరోవైపు ఈ ఏడాది సకాలంలో వర్షాలు పడకపోవడంతో మెట్ట ప్రాంతాల్లో వ్యవసాయం సాగవుతుందా లేదా అన్న పరిస్థితి నెలకొందన్నారు. మెట్ట గ్రామాల్లోని చెరువుల్లో ఎక్కడ చూద్దామన్నా నీరు లేదని, పోలవరం నీటిని మళ్లించి చెరువులు నింపాల్సిన అవసరం ఉందన్నారు.

స్మార్ట్‌మీటర్ల బిగింపు ఆపే వరకూ ఉద్యమం : సిపిఎం

ప్రజాశక్తి - గుడివాడ : స్మార్ట్ మీటర్లు బిగింపు ఆపే వరకూ ఉద్యమం కొనసాగిస్తామని సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం స్థానిక జగనన్న కాలనీలో అదాని కంపెనీ ఉద్యోగులు తాళం వేసి ఉన్న ఇళ్ళకి అలాగే నిర్మాణం పూర్తికాని ఇళ్ళకి కూడా మీటర్లను బిగించడాన్ని సిపిఎం కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలో ఉన్న కరెంట్ ఆఫీస్ దగ్గర నిరసన తెలియజేశారు.. అనంతరం ఆర్ సి పి రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉండగా అదానీ మీటర్లను వ్యతిరేకించి తెలుగుదేశం ప్రభుత్వం ఇప్పుడు ఆ మీటర్లనే బిగించడం దారుణం అన్నారు. ప్రజల్ని అడ్డగోలుగా దోచుకునే అదాని కంపెనీకి విద్యుత్



నిరసన తెలియజేస్తున్న సిపిఎం నాయకులు

సంస్థలను కట్టబెట్టి ప్రజల్ని దోచుకోవడానికి అనుమతించడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి స్మార్ట్ మీటర్లను ఆపకపోతే ఉద్యమాన్ని ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి రజిని, ఎల్ సురేంద్ర, ఆర్ కొండ, బండి శ్రీను, సొంటి వెంకటేశ్వరరావు, వెంకటేశ్వరమ్మ, స్థానికులు పాల్గొన్నారు.


సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-గన్నవరం : వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు, విష జ్వరాల కట్టడికి క్షేత్రస్థాయిలో కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకుంటు న్నామని, ప్రజా భాగస్వామ్యంతో ఊరూవాడా డ్రైడే ఫ్రైడే కార్యకలాపాలను పకడ్బందీగా నిర్వహిస్తు న్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ రూరల్ మండలం, ప్రసాదంపాడులో జరిగిన డ్రై డే ఫ్రైడే – సీజనల్ వ్యాధుల అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలిగే దుష్పరిణామాలను వివరించారు. ప్రజలు పర్యావరణహిత క్లాత్ బ్యాగ్స్, జ్యూట్ బ్యాగ్స్ వంటివి వినియోగించాలని సూచించారు. ప్రజలకు సరఫరా చేస్తున్న రక్షిత తాగునీటి ప్రమాణాలను స్వయంగా పరీక్షించారు. పీహెచ్ విలువతో పాటు వివిధ సేఫ్ లెవెల్స్‌ను పరిశీలించారు. మలేరియా, డెంగీ, చికున్‌గున్యా వంటి జ్వరాలు బారినపడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిల్వ నీటిని గుర్తించడం.. వాటిని శుభ్రపరచడం.. నీటి నిల్వలపై మూతలు పెట్టడం ద్వారా డెంగీ రాకుండా నివారించవచ్చన్నారు. గ్రామ సర్పంచ్ ఎస్.గంగారత్నం, డీఎల్‌పీవో రాఘవన్, ఎంపీడీవో విగిన్స్, ఈవో పీఆర్‌డీ దుర్గాప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఏడాది పాలనపై కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: టిడిపి కూటమి ప్రభుత్వంలో అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని టిడిపి సీనియర్ నాయకులు నాగుల్ మీరా పేర్కొన్నారు. 51వ డివిజన్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అందించిన సంక్షేమాన్ని వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు సిహెచ్.చిట్టిబాబు , క్లస్టర్ ఇంచార్జ్ సుఖాసి కిరణ్, డివిజన్ ప్రెసిడెంట్ కుంచం దుర్గారావు, ప్రధాన కార్యదర్శి బెవర రవి తదితరులు పాల్గొన్నారు. 44వ డివిజన్ లేబర్ కాలనీ మసీద్ రోడ్ లో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ పాల్గొని సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరిగి ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ సింగ్, కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. 40వ డివిజన్లో నాగార్జున వీధి, భవాని హాస్పిటల్ రోడ్డు, అల్లుడుపేట వద్ద డివిజన్ అధ్యక్షులు పునుగుపాటి చిన్న సుబ్బయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సెక్రెటరీ గాడు గణేష్, సీనియర్ నాయకులు బబ్బూరి నారాయణస్వామి, గూడూరు కొండయ్య, ఉప్పలూరి శివాజీ, పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరవళ్లు తొక్కుతున్నాయని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. పట్టణంలోని 5వ వార్డు వైవై కాలనీలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలను ఇంటింటా ప్రచారం చేశారు. ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.



విజయవాడలో...



జగ్గయ్యపేటలో...

లిఫ్ట్ ఇరిగేషన్‌ల మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం : ఎంఎల్‌ఎ



ప్రజాశక్తి-అవనిగడ్డ : వైసీపీ ప్రభుత్వం రైతులకు ఉపయోగపడే అనేక లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను నిర్లక్ష్యంగా వదిలేసిందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏపీఎస్ ఐడీసీ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి చేన్నారెడ్డి తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో 8679 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే 8 లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల మరమ్మతులకు రూ 2.45 కోట్లు. పదేళ్లపాటు ఆపరేషన్ అండ్ మెయిన్టెనెన్స్ పనులకు 56.88 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలిపారు. కోడూరు మండలం ఉల్లిపాలెంలో 850 ఎకరాలకు సాగునీరు అందించే ఇరిగేషన్ పథకం మరమ్మతులకు పదేళ్లపాటు ఓ అండ్ ఎం పనులకు 5.70 కోట్లతో ప్రతిపాదన రూపొందించినట్లు తెలిపారు. మండలం చెరువులో 235 ఎకరాలకు, అవనిగడ్డలో 665 ఎకరాలకు, అవనిగడ్డ మండలం పులిగడ్డలో 530 ఎకరాలకు, దక్షణ చిరువోలు లంక లో 675 ఎకరాలకు, చల్లపల్లి మండలం మాజేరులో 1224 ఎకరాలకు సాగునీరు అందించే లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు పంపింగ్ స్కీములకు మరమ్మతులు నిర్వహించేందుకు ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో వర్క్ ఇన్స్పెక్టర్ షేక్ అన్వర్ పాల్గొన్నారు

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : కవుతరం సబ్ స్టేషన్‌లో గల 11కేవి విన్నకోట ఫీడర్ పరిధిలోని విన్నకోట, కురాడ, సుబ్బిచెరువు, సింగలూరు,కట్టవాని చెరువు,చింతలగుంట, పురిటిపాడు, సిరిదగ్గుమిల్లి, తాడిచర్ల, జేమ్సుపేట,గ్రామాలలో ఈనెల 12వ తేదీ శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వర కు విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఏపీ సీపీడీసీఎల్ గుడివాడ డివిజన్ ఇఇ జిబి శ్రీనివాసరావు తెలిపారు.కావున గహ, వాణిజ్య విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** ఉంగుటూరు మండలంలోని ఆత్కూరు సబ్ స్టేషన్‌లో 11 కెవి ఆత్కూరు టౌన్ ఫీడర్ పరిధిలోనివిద్యుత్తు లైన్ల ఆధునీకరణ పనుల దష్ట్యా ఆత్కూరు గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపి నిలిపి వేస్తున్నామనిగుడివాడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జిబి శ్రీనివాసరావు తెలిపారు. కావున వినియోగదారులందరూ సహకరించాలని కోరారు.

నేడు వైసిపి గుడివాడ నియోజకవర్గ సమావేశం

ప్రజాశక్తి - గుడివాడ : ఈనెల 12వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక లింగవరం రోడ్డులోని కే కన్వెన్షన్ హాల్లో నిర్వహించే రీకాలింగ్ చంద్రబాబు, బాబు షూరిటీ మోసం గ్యారంటీపై వైసిపి నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని వైసిపి పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక ఏలూరురోడ్డులోని వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న సమావేశాన్ని నియోజకవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలు జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో నందివాడ ఎంపిపి పెయ్యల ఆదాం, నాయకులు పాలేటి చంటి, మట్ట జాన్‌విక్టర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసిపి నాయకులు

కొనసాగుతున్న ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె

విజయవాడలో బైక్ ర్యాలీ, నందిగామ, తిరువూరుల్లో నిరసనలు

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడలో ఇంజినీరింగ్ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి 17వ రోజుకు చేరింది. స్థానిక తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం దగ్గర నుంచి ధర్నా చౌక్ వరకు కార్మికులు బైక్ ర్యాలీ నిర్వహించి పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. జీఓ నెంబర్ 36 ప్రకారం వేతనాలు పెంచాలని, సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని, ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కార్మికులు చేసిన నినాదాలు మారుమ్రోగాయి. ఈ కార్యక్రమానికి విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఇంజినీరింగ్ కార్మికుల ఆందోళనకు మద్దతుగా ఈ నెల 16వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పారిశుధ్య కార్మికులు, యుజిడి సెక్షన్‌కు చెందిన వెహికల్ డిపో డ్రైవర్లు, క్లీనర్లు కూడా సమ్మెకు మద్దతుగా నిలుస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వేతనాల పెంపు వ్యవహారంలో అత్యంత మొండి వైఖరితో వ్యవహరిస్తుందని అన్నారు. పలుసార్లు విజ్ఞాపనలు, చర్చలు జరిపినా ఎటువంటి పురోగతి లేదని దుయ్యబట్టారు. అరకొర వేతనాల పెంపుకు సిడిఎంఎ నాలుగు రోజుల గడువు అడిగితే యూనియన్ పరంగా ఎనిమిది రోజులకు పైగా సమయం ఇచ్చినా నేటికీ వారి నుంచి ఎటువంటి ఉలుకూ పలుకూ లేదని విమర్శించారు. ఒక వైపున పని భారం, మరొక వైపున అరకొర వేతనాలతో దశాబ్దాల తరబడి కార్మికులు గొడ్డు చాకిరీ చేస్తున్నా...పట్టించుకోవడం లేదన్నారు. స్కిల్డ్ వర్కర్లయిన ఇంజినీరింగ్ కార్మికులకు అన్‌స్కిల్డ్ వేతనాలు ఇస్తూ చేతులు దులుపుకుంటున్నారని, ఇది ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. ఒక వైపున పనులు ఆగిపోయి, నగర వ్యాప్తంగా పలురూపాల్లో సేవలు నిలిచిపోయినా, ప్రజలు ఇబ్బందులు పడుతున్నా...మరొక వైపు కష్టనష్టాలకు కార్మికులు గురిఅవుతున్నా మానవత్వంతో కూటమి ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి స్టీఫెన్‌బాబు, నాయకులు టి తిరుపతమ్మ, టి ప్రవీణ్, మన్నే బుజ్జమ్మ, టి చిన్న, వెంకట్రావు, స్వరూప, వై దుర్గాప్రసాద్, సుందరయ్య, రమేష్, దుర్గారావు, సైదులు, నారాయణ తదితరులు పాల్గొన్నారు. **నందిగామ:** మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని ఆరో రోజు శుక్రవారం నందిగామ గాంధీ సెంటర్, పురవీధుల్లో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులకి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయుకులు బచ్చలకూరి లాజర్, మున్సిపల్ యూనియన్ కార్యదర్శి దాసవరపు సైదా, పరిమి రవి, శ్రావణ్ కుమార్, దారెల్లి అశోక్, కండెల శ్రీను, దాసు, బ్రహ్మం, కార్మికులు పాల్గొన్నారు. **తిరువూరు:** మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని. గత నెల ఆరో తేదీ నుండి వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్న రాష్ట్ర ప్రభు త్వం పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ తిరువూరు నగర పంచాయతీ కార్యాలయం ముందు శుక్రవారం కార్మికులు అర్ధనగ్నంగా ధర్నా చేశారు. కమిషనర్ మనోజకు శనివారం అర్ధరాత్రి నుండి సమ్మెకు వెళుతున్నామని తెలియజేస్తూ సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ ఉపాధ్యక్షులు బలగాని వెంకటేశ్వరావు, నాయుకులు ఆకుల రవి, ఇంజినీరింగ్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు షేక్ బాజీ, కార్యదర్శి కందుల శ్రీను, ఉపాధ్యక్షులు వాసు, కోశాధికారి రఫీ, గౌరవ సలహాదారుడు మోహన్ రావు తదితర కార్మికులు పాల్గొన్నారు.


విజయవాడలో...


నందిగామలో...



తిరువూరులో...

విద్య, వైద్యం నిర్వీర్యం : నల్లగట్ల

ప్రజాశక్తి-తిరువూరు: కూటమి ప్రభుత్వం విద్య, వైద్యాన్ని నిర్వీర్యం చేస్తుందని వైసీపీ తిరువూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నల్లగట్ల స్వామిదాస్ ఆరోపించారు. తిరువూరులోని వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థుల నివాస ప్రాంతాలకు మూడు కిలో మీటర్ల దగ్గరలో ప్రాథమిక పాఠశాల, ఐదు కిలో మీటర్ల దగ్గరలో ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉండాలని చెప్పిన చంద్రబాబు నేడు ఆ పద్ధతికి తూట్లు పొడుస్తున్నారన్నారు. ప్రాథమిక ఉన్నత పాఠశాలలను తీసేసి హైస్కూల్‌కు, కొన్ని చోట్ల ప్రాథమిక పాఠశాలలను తీసేసి మోడల్ స్కూల్ పెట్టటం వల్ల విద్యార్థులు దూర ప్రాం తాల్లో ఉన్న పాఠశాలకు వెళ్లలేక చదువుకు దూరమవుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్యను అంద చేయ ల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అమ్మఒడి పథకం పేరు మార్చి తల్లికి వందనం తమ ఘనతగా లోకేష్ చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. 17 మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలోకి తీసుకురావాలనే ప్రభుత్వ ఆలోచన దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు తాళ్లూరి నవీన్, పట్ట ణ అధ్యక్షులు చలమాల సత్యనారాయణ, జెడ్పీ టీసీ యరమల రామచంద్రారెడ్డి, నాయకులు కాలసాని నాగేశ్వరరావు, షేక్ జాకీర్, మోదుగు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మైలవరంలో భారీ వర్షం

ప్రజాశక్తి-మైలవరం: మైలవరంలో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఉదయం నుండి ఉక్క పోత, ఎండ వేడిమితో ప్రజలు అల్లాడిపోయారు. సాయంత్రం ఆకాశం ఒక్కసారిగా మేఘామతమై వర్షం కురిసింది. డ్రైనేజీలు పూడిక తీయక పోవటంతో డ్రైనేజీలు పూడుకుపోయి మురుగినీరంతా ప్రధాన రహదారి పైకి చేరింది. ఈ వర్షానికి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



టిబి పరీక్షలు

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : కొత్తపేట షేక్ రాజా సాహెబ్ మినీ జనరల్ హాస్పిటల్ టిబి యూనిట్ విభాగం ఆధ్వర్యంలో ప్రధానమంత్రి టిబి ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పాత రాజ రాజేశ్వర్ పేట నందు 56వ డివిజన్ 222 సచివాలయం నందు టిబి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేపట్టారు. ఈ క్రమంలో టిబి వ్యాధి నిర్ధారణ కోసం ముందస్తుగా నిర్వహించే సై - టిబి టెస్ట్ ను డాక్టర్ మనోజ్ఞ శుక్రవారం ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా 20 మంది బాధితులను గుర్తించి వారికి ముందస్తు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన్నట్లు ఈ సందర్భంగా డాక్టర్ మనోజ్ఞ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిబి సిబ్బంది మరియు ఆశాలు, ఎ ఎన్ ఎం లు పాల్గొన్నారు



దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి కొల్లు

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : రాష్ట్ర గనులు, భూగర్భ, ఆబ్కారీ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర కుటుంబ సమేతంగా బెజవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. శుక్రవారం ఇంద్రకీలాద్రికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఆషాడం సందర్భంగా అమ్మవారికి చీర, సారే సమర్పణతో పాటు వెండి పళ్లెం బహూకరించారు. అమ్మవారి దర్శనం అనంతరం వేద ఆశ్వీరచన మండపంలో పండితులు కొల్లు రవీంద్ర దంపతులకు వేద స్వస్తి అందజేశారు. అనంతరం ఆలయ సిబ్బంది అమ్మవారి చిత్ర పటం, శేష వస్త్రం తీర్థప్రసాదాలు అందజేశారు.

యాత్రికుల మౌలిక వసతులకు పెద్దపీట

దుర్గగుడి ఇఒ శీనానాయక్

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి విచ్చేసే యాత్రికులకు మెరుగైన మౌలిక వసతుల కల్పనకు దష్టి సారించాలని దుర్గగుడి ఈవో శీనా నాయక్ఇంజనీరింగ్ అధికారులకు తగు ఆదేశాలు ఇచ్చారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము లో జరుగుచున్న అభివద్ధి కార్యక్రమములపై కార్యనిర్వహణాధికారి వి. కె. శీనా నాయక్ ఆధ్వర్యంలో మల్లికార్జున మహామండపం నాల్గవ అంతస్తులో ఈవో చాంబర్ నందు శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలయ ఇంజనీర్లు,గుత్తేదారులు, దాతలు పాల్గొనగా, రాబోవు దసరా మహోత్సవాలు దృష్టిలో ఉంచుకుని జరుగుతున్న అభివృద్ధి పనులైన అన్నదానం బిల్డింగ్, లడ్డు పోటు బిల్డింగ్, ఎలివేటేడ్ క్యూ కాంప్లెక్స్, హిల్ ప్రొటెక్షన్ పనులు, పూజ మందిరాలు, యాగశాల మొదలగు నిర్మాణం పనులు వేగవంత చేయాలనీ దిశా నిర్దేశం చేశారు. యాత్రికుల సౌకర్యార్థం తోపాటు భవిష్యత్తు అవసరాల దృష్ట్యా మాస్టర్ ప్లాన్ అమలు పై చర్చ నిర్వహించారు. సమావేశం అనంతరం అభివద్ధి పనులు జరుగుతున్న విధానంపై క్షేత్రస్థాయిలో తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమములో యాగశాల నిర్మాణదాత సంగా నరశింహరావు, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కోటేశ్వరరావు, ఇంజనీరింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న దుర్గగుడి ఇఒ శీనానాయక్

వాటర్ ప్లాంట్ యజమానులు నాణ్యత పాటించాలి

ప్రజాశక్తి-వీరులపాడు: మండలంలోని జుజ్జూరు గ్రామంలో మినరల్ వాటర్ సప్లై కేంద్రాలను స్థానిక వైద్య అధికారులతో కలిసి జిల్లా పోరాసిన్ అధికారి బద్రీనాథ్ పరిశీలించారు. మినరల్ వాటర్ ప్లాంట్ యజమానులతో మినరల్ వాటర్ తయారీ విధానాన్ని తెలుసుకొని వాటర్ ప్లాంట్ను టీడీఎస్ పీహెచ్ నార్మల్ రేంజ్‌లో మెయింటినెన్స్ చేయాలని తెలిపారు. ప్రతిరోజు బ్లాక్ వాష్ చేయాలని తరచూ ఫిల్టర్ కొత్తవి అమర్చుకోవాలని పరిశు భ్రంగా వినియోగదారులకు నాణ్యమైన తాగునీరు అందించేటట్లు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. గ్రామంలో ఉన్న రెండు వాటర్ ప్లాంట్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో కొన్ని కుటుంబాలను ఇంటింటికీ వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిలో అడిగి తెలుసుకున్నారు ఎవరైనా అనారోగ్యాన్ని గురైతే వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమాచారం తెలియజేయాలని, వెంటనే సిబ్బంది తమ ఇంటి దగ్గరికి వచ్చి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం వర్షాకాలం అవటంతో దోమలు విపరీతంగా పెరిగే అవకాశాలు ఉన్నాయని ప్రతి ఒక్కరు తమ ఇంట్లో ఉన్న నిల్వ నీటిని నిలవ లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సి అధికారి రవికిరణ్ రెడ్డి, చంద్రశేఖర్, మూర్తి, కృపారాణి తదితరులు పాల్గొన్నారు.



కౌశల్ వికాస్‌తో యువతలో నైపుణ్యాభివృద్ధి

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన ద్వారా యువతలో నైపుణ్యాలను గుర్తించి, అందుకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని 17వ ఆంధ్ర బెటాలియన్ ట్రైనింగ్ జె.సి.ఒ సుబేదార్ భూపాల్ రెడ్డి అన్నారు. 17 (ఎ) బెటాలియన్ కెబిఎన్ కళాశాల ఎన్‌సిసి, కంప్యూటర్ విభాగాల సంయుక్త నిర్వహణలో ప్రధాన మంత్రి ఇంటర్న్ షిప్ పథకంకౌశల్ సమద్ధి ఔర్ రోజ్ గార్ అనే అంశంపై శుక్రవారం వర్క్ షాప్ జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న భూపాల్ రెడ్డి మాట్లాడుతూ మనదేశ యువతలో నిరుద్యోగ రేటు 6.2 శాతం కన్నా ఎక్కువ ఉందని, ఈ శాతాన్ని తగ్గించడం కోసం కౌశల్ యోజన పథకాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. స్వల్ప కాలిక శిక్షణ, రికగ్నిషన్ ఆఫ్ ప్రియర్ లెర్నింగ్, స్పెషల్ ప్రాజెక్టు అనే విభాగాలుగా శిక్షణ అందిస్తామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ యువతకు మెరుగైన జీవనోపాధి అందించడానికి కౌశల్ యోజన ఉపయోగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారి కె.పి.టి విజయభాస్కర్, కంప్యూటర్ విభాగాధిపతి రవీంద్ర, 17వ ఆంధ్ర బెటాలియన్ హవల్దార్ చంద్రమోహన్, షమీమ్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

